సూర్య
18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 24 డిసెంబర్ 2024 | పేజీలు 11

# వసతులు కరువు దివ్యాంగులకు తప్పని పాట్లు

**కుప్పం ఉపకార వేతనాల అందజేత కార్యక్రమంలో లోటు పాట్లు**

**అవస్థలు పడ్డామని దివ్యాంగులు ఆవేదన**

వివరాలు 5లో



వీల్ చైర్ లేక రోధిస్తున్న దివ్యాంగుడు

# మేఘ గుత్తేదారు..!

## చచ్చిపోతున్నా పట్టించుకోని

**పలువురి మృతి... నిత్యం ప్రజల ఆవేదన**

**వాహనాలు గుల్ల... పట్టించుకోని ఆర్టీఓ**



**గూడూరు, మేజర్‌న్యూస్:** సాగరమాల నిర్మాణ సంస్థ మేఘ తన పని సక్క బెట్టుకోవడంలో చూపుతన్న విజ్ఞత ప్రజలు పడుతున్న బాధలపై దృష్టి పెట్టక పోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత వారంలో పాలిచర్లవారిపాళెం వద్ద సాగరమాల రహదారి మళ్లింపులో తిప్పగుంటపాళెం గ్రామానికి చెందిన ఒకరి కారు ఇరుక్కు పోవడంతో ఆ కారులో ఆసుపత్రికి పోతున్న మహిళ మార్గ మధ్యలోనే మృతి చెందిన సంఘటన అందరినీ కలచి వేసింది. ఈ సంఘటన చాలు వారు రహదారికి కనీస మరమ్మతులు కూడ చేయడం లేద డానికి. డివిజన్ పరిధిలోని 16వ జాతీయ రహదారి నుంచి కృష్ణపట్నం పోర్టుకు నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం చేపట్టారు. ఈ సంస్థకు అధికారులు, ప్రజలు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న వాళ్లు మాత్రం ప్రజల బాగోగులు చూసే పరిస్థితులు కనిపించడం లేదు. రహదారి నిర్మాణం ప్రారంభమై రెండు సంవత్సరాలైనా సంస్థ భారి వాహనాలు (టిప్పర్లు, డంపర్లు, బల్కర్‌లు) రాక పోకలకు వినియోగిస్తున్న మండల ప్రధానరహదారి గురించి పట్టించుకున్న పాపాన పోలేదంటే అతిశయోక్తి కాదు. అసలే అంతంత మాత్రంగా ఉన్న మండల ప్రధాన రహదారి గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో కనీస మరమ్మతులకు నోచుకోలేదు. మేఘసంస్థ భారీ వాహనాల రాకపోకలతో రహదారి చిద్రమై పోయింది. ఈ రహదారిపై ప్రయాణమంటే నరకానికి వెళ్లి నట్లు ఉంటుంది. ఇలాంటి సమయంలో

మిగతా 2లో

# ప్రజావేదిక అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజల నుండి అందే పీజీఆర్ఎస్, సిఎంఓ, రెవెన్యూ సదస్సులు, ఆన్లైన్ తదితర విధానాల్లో వచ్చే గ్రీవెన్స్ అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా, అర్థవంతంగా సమస్యలకు పరిష్కారం చూపాలని, గ్రీవెన్స్ రీఓపెన్‌కి తావు లేకుండా నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై జిల్లా కలెక్టర్ జెసి శుభం బన్సల్ తో కలిసి జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, డివిజన్, మండల, మున్సిపల్ అధికారులతో వర్చువల్ విధానంలో కేసు వారీగా పలు ఫిర్యాదులు సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పిజిఆర్ఎస్)లో వచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యతగా, అర్థవంతంగా, నాణ్యతగా నిర్దేశిత గడువులోగా పరిష్కారం చూపాలని, పరిష్కరించలేనివి అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్‌కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. నిర్లక్షంగా వ్యవహరించిన సిబ్బందికి ఛార్జి మెమోలను జారీ చేయవలందిగా సంబంధిత అధికారులకు సూచించారు. రెవెన్యూ సదస్సులో వచ్చే ప్రతిఅర్జీ కూడా గ్రీవెన్స్‌లో నమోదు చేసి అర్జీ దారులకు ఎండార్స్మెంట్ చేసి ఇవ్వాలి వాటిని మొదటి ప్రాధాన్యంతో పరిష్కరించుటకు చొరవ చూపాలి. రెవెన్యూ సదస్సులలో ఎక్కు వగా రెవెన్యూ, భూ సమస్యలపైన వస్తున్నాయని అందులో ఎక్కువగా రిసర్వే కోసం వస్తున్నాయని అలాగే ఎటువంటి అర్జీలు వచ్చిన అన్నిటిని పరిష్కరించే విధంగా ఉండాలని తెలిపారు. మండల పరిధిలో గల సర్వేయర్లు వాటికీ ప్రాధాన్యతను ఇవ్వవలసినదిగా ఆదేశించారు.



అలాగే ముఖ్యమంత్రి కార్యాలయం నుండి జిల్లాకు సంబంది వచ్చే ప్రతి అర్జీపై సానుకూలంగా పరిశీలించి తక్షణ పరిష్కారం చేయాలని తెలిపారని కలెక్టర్ వీసీ ద్వారా అధికారులందరికి తెలిపారు. ప్రతి వారం గ్రీవెన్స్ వచ్చే అర్జెలపై సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను పరిస్కరించే విధంగా చూడాలన్నారు. అలాగే తరచూ ప్రజలతో కలసి ఉండాలని అన్నారు. ప్రధానమంత్రి అవాజ్ యోజన 2.0 పథకం కింద అర్హులైన వారిని గుర్తించి వారికి సంబంధించి వివరాలను మండల అధికారులు, గృహనిర్మాణ శాఖ ఇంజనీరింగ్ సిబ్బంది ఆవాస్ యాప్ నందు అలాగే పట్టణ పట్టణ ప్రాంతంలో ఉన్న వారి వివరాలను మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు వెబ్‌మాడ్యూల్స్ ద్వారా తప్పకుండా నమోదు చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు జిల్లా అధికారులు, డివిజన్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌కు 178 అర్జీలు

**కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లాసచివాలయంలోని నూతన గ్రీవెన్స్‌హాల్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ కె.మోహన్ కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులులతో ప్రజల

మిగతా 2లో



# గంజాయి కేసులో ఇద్దరు అరెస్టు

**17 కిలోల గంజాయి స్వాధీనం**



వివరాలు 5లో

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

**ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు ఆదేశించారు. సోమవారం నగరంలోని స్థానిక ఏఆర్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజుని చిత్తూరు డి.ఎస్పీ టి.సాయినాథ్‌ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు.

ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని ఎస్పీ అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.



## పిజిఆర్ఎస్‌కు 178 అర్జీలు

(మొదటి పేజీ తరువాయి)

నుండి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులు పనిచేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించ డం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్ వాడీ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో శాంతిదుర్గ తెలిపారు. ఈ మేరకు ఆమె సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి ఐసీడీఎస్ పరిధిలో మినీ అంగన్‌వాడీ రెండు. సహాయకులు ఏడు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు శాంతిదుర్గ పేర్కొన్నారు. తొట్టంబేడు మండలం విరూపాక్ష యానాది కాలనీ ఎస్టీ కొండకింద ఎస్టీ కాలనీ ఎస్టీలో మినీ అంగన్‌వాడీ ఉద్యోగాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఇక అంగన్ వాడీ కేంద్రాల్లో సహాయకులకు సంబంధించి. శ్రీకాళహస్తి మండలంలోని ఊరందూరు బీసీ-ఏ. నారాయణపురం ఓసీ కామి హరిజనవాడ ఎస్సీ తూర్పు కొండమిట్ట బీసీ-బీ. ఈశ్వరయ్య కాలనీ (ఓసీ), ఊరందూరు హరిజనవాడ ఎస్సీ. తొట్టంబేడు మండలంలో కొత్తకండ్రిగ బీసీ-బీ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టులతకు దరఖాస్తు చేసే వారికి 21-35 సంవత్సరాలు మధ్య వయసు ఉండి. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. అర్హులై ఆసక్తి గల వారు వచ్చే నెల 6 వతేదీ సాయంత్రం 5 గంటలులోపు తమ దరఖాస్తు శ్రీకాళహస్తి సీడీపీవో కార్యాలయంలో చేర్చాలని సీడీపీవో శాంతిదుర్గ తెలిపారు.

## భాస్కర్ ఆధ్వర్యంలో శరణార్థులకు అన్నదానం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యవర్గ సభ్యులు, చిట్టమూరు మండలం కోతలగుంటకు చెందిన బసవనూరు భాస్కర్ ఆధ్వర్యంలో చిట్ట మూరు మండలం మొలకల పూడిలోని మెహర్ శరణార్థుల నిలయంలో సోమ వారం ఒక్కపూట అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. భాస్కర్ చిన్నాన్న బసవనూరు సుబ్బరామయ్య సంవ త్సరీకం సందర్భంగా ఆయన మనవడు



గోపికృష్ణ ఆదేశాలతో పేదలకు ఒక్క పూట అన్నదానం చేయాలన్న సంకల్పంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు భాస్కర్ తెలిపారు. మెహర్ శరణార్థుల నిలయంలో 50 మంది కి అన్నదానం నిర్వహించడం సంతృప్తినిచ్చిందన్నారు. తమకు సంబంధించి మంచి, చెడ్డ కార్యక్రమాలకు గాను సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాల నిర్వహణలో భాగంగా పేదల కు ఒక్క పూట అన్నదాన కార్యక్రమాలను ఆనవాయితీగా కొనసాగిస్తున్నామన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం : తహసీల్దార్

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని



నాయుడుపేట తహశీల్దార్ మాగర్ల రాజేంద్ర సంయుక్తంగా హెచ్చరించారు. ఎవరైనా ఇసుకను డంప్ చేసి బయట ప్రాంతాలకు తరలిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుం టామన్నారు. సోమవారం నాయుడుపేట మండల పరిధిలోని మూర్తిరెడ్డిపాళెం, అయ్యప్పరెడ్డిపాళెం ప్రాంతాల్లో ఇసుకను అక్రమ తరలింపును అడ్డుకునే విధంగా జేసీబీతో గాడులు తీయించారు. తహశీల్దార్ మాగర్ల రాజేంద్ర మాట్లాడుతూ ఎవరైనా ఇసుకను తరలింపులు చేపట్టాలంటే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, నిబంధనలకు విరుద్దంగా వ్యవహరి స్తే అటువంటి వారిపై చర్యలు చేపడుతామన్నారు. ఎవరైనా ఇసుక అక్రమంగా తరలిస్తే పోలీస్ స్టేషన్ తహసిల్దార్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక రామ్‌నగర్ కాలనీ నందుగల శ్రీ చైతన్య పాఠశాల నందు సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఏజీఎం సురేష్, ఆర్ఐ చక్రధర్ సూచనల మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ రేఖ లోకనాథం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చిత్తూరు నగరంలోని పిసిఆర్ కళాశా లలో గణితశాస్త్ర అధ్యాపకులు విజయబాబు, చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు పాల్గొన్నా రు. విజయ్‌బాబు మాట్లాడుతూ భారతీయ గణిత శాస్త్రవేత్తల గొప్పదనాన్ని ప్రపంచానికి తెలియజేసిన శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని గణిత దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. నేటితరం విద్యార్థులందరూ రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని గణితాన్ని భయం లేకుండా అభ్యసించి గణితశాస్త్ర మెలుకువలని తెలుసుకోవా లని సూచించారు. అనంతరం ట్రాఫిక్ సిఐ నిత్య బాబు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను పాటించాలని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని డ్రైవింగ్ చేసే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించా లని, ప్రమాదం



అరికట్టడానికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమీ డీన్ ఏకాంబరం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చచ్చి పోతున్నా పట్టించుకోని మేఘ గుత్తేదారు!

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం రహదారుల మరమ్మతులకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ గతంలో నిధులు మంజూరై పనులు చేయక పోవడంతో అలానే ఉన్న నిధులు దాదాపు 74 లక్షల రూపాయలతో రహదారి మరమ్మతులు చేయించారు. ఈ రహదారి కూడ మూణ్ణాళ్ల ముచ్చటగా మారింది. వేసిన కొద్ది రోజులకే ప్యాచ్ వర్క్‌లు తిరిగి గుంటలుగా మారి పోతున్నాయి. అయితే ఈ రహదారి పై సంవత్సరంపైగా భారీ వాహనాల రాకపోకలతో రహదారి చిధ్రమై పోవడానికి కారణమైప మేఘ సంస్థ కనీసం స్పందించక పోవడం విశేషం. ప్రధాన రహదారి వెంబడి గ్రామాల ప్రజలు ఆందోళన చేసిన సమయంలో మాత్రం ప్రాజెక్ట్ పరిధిలో రహదారి మరమ్మతులు తమ భాధ్యతని తామే చేస్తామని చెప్పడం మినహా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. కేవలం ప్రధాన రహదారి పక్కన ఉన్న గ్రామాల వద్ద నీళ్లు చల్లి దుమ్ము లేవకుండా చేస్తున్నామిన చెప్పడం మినహా ఆ నీళు చల్లడం వలన అక్కడ ఏర్పడుతున్న గుంటల్లో ప్రయాణం గురించి పట్టించు కోవడం లేదు. చింతవరం నుంచి వరగలి రహదారి కూడలి వరకు ఉన్న దూరంలో నాలుగు చక్రాల వాహనాలు మినహా మిగిలిన వాహనాల్లో వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వాహనాల కారణంగా లేస్తున్న దుమ్ములో మునిగి పోతున్నారు. దీంతో పలువురు అనారోగ్యం పాలు కావడం మినహా ఏమి చేయలేక దిక్కులు చూస్తున్నారు. ఎసి వాహనాల్లో తిరుగుతున్న సంస్థ ప్రతినిధు లు ఇవన్నీ ప్రత్యక్షంగా చూస్తున్నా సామాన్య ప్రజల ఆవేదన పట్టించు కోవడం లేదు. ఏమైనా అడిగితే ఏమైనా చేసుకోండి మాకేమి అన్నట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ రహదారిపై జరిగిన ప్రమాదాల్లో పలువురు మృతి చెందగా పలువురు క్షతగాత్రులుగా మారారు. భారీ వాహనాల రాక పోకలతో లేస్తున్న దుమ్ములో వెనుక వాహనాల ఛోదకులు పడుతున్న ఇబ్బందులు కనీసం పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా నడుపుతూ వెళుతుంటారు. రహదారి పరిమితికి మించి భారీ వాహనాలతో సంస్థ వాహనాలు వెళుతున్నా అధికారులు మామూళ్ల మత్తులో మిన్నకుంటున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇకనైనా మేఘ సంస్థ ప్రతినిధులు రహదారి మరమ్మతులపై దృష్టి నిలిపి తగు చర్యలు తీసకోవల్సి ఉంది.

## రోగుల వివరాలను ఈహెచ్‌ఆర్‌లో నమోదు చేయండి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చికిత్స కోసం వచ్చే అవుట్ పేషంట్ వివరాలను ఈహెచ్‌ఆర్ లో నమోదు చేయాలని స్టేట్ మోడల్ ఆఫీసర్ తెలియజేశారు. సోమ వారం నగరంలోని స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జూన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సుధారాణి, అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు అందరూ పాల్గొన్న ఈఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమం పై స్టేట్ నోడల్ ఆఫీసర్ జిల్లా డిఎం హెచ్ఓలకు, డిపిఎంఓ లకు, మెడికల్ ఆఫీసర్లకు జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్బన్ హెల్త్ సెంటర్ నందు ప్రతి పేషెంట్ కి ఓపి నందు ఈ హెచ్ ఆర్ నమోదు చేసి వారి యొక్క ఆరోగ్య స్థితిగతులు అన్ని వివరాలను భద్రపరచడం జరుగుతుందని తద్వారా వారికి త్వరితగతిన చికిత్స చేయడానికి సులభతరం అవుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కాణిపాకం వరసిద్ధుని సేవలో ప్రముఖులు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామిని కొడుమూరు ఎమ్మెల్యే బి.దస్తగిరి, తిరుమల తిరుపతిదేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావులు కుటుంబ సమేతంగా వేర్వేరుగా సోమవారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద, ఆలయ సూపర్ డెంట్ వాసు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ విగ్నేష్ వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అశ్వీరచన మండపంలో వేదపండితులు అశ్వీరచనం తరువాత ఆలయ సూపరింటెండెంట్ వాసు స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు అందజేశారు.



## మాస్టర్ ఫ్లాన్ రోడ్డు బాధితులకు త్వరలో టీడీఆర్ బాండ్లు :ఎమ్మెల్యే

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మాస్టర్ ఫ్లాన్ రోడ్డుల కారణంగా భూమి కోల్పోయిన అర్హులకు ఫిబ్రవరి నాటికి టిడిఆర్ బాండ్లు మంజూరైయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే తమ సొంత భూముల విలువ పెంచుకునేందుకు మాస్టర్ ఫ్లాన్ రోడ్డుల పేరిట నిధులు దోచుకున్నారని ఆయన ఆరో పించారు. తిమ్మినాయుడుపాలెం పరిధిలోని తిరుమలరెడ్డినగర్ సచి వాలయం ఆవరణలో రెవెన్యూ సదస్సు సోమవారం ఉదయం జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతోపాటు తహశిల్దార్ భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు. 50వ డివిజన్‌కు సంబంధించిన రెవెన్యూ సమస్యలను తెలుగుదేశం, జనసేన నాయకులు సదస్సు దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాల ప్రక్షాళనను తిరుమల నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మాస్టర్ ఫ్లాన్ రోడ్డల పేరుతో మాజీ ఎమ్మెల్యే రేట్లు పెంచుకుని తనకు కావాల్సిన వారికి మాత్రమే టిడిఆర్ బాండ్లు జారీ చేసి దోచుకున్నారని ఆయన విమర్శించారు. టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపిస్తోందని ఆయన చెప్పారు. మాస్టర్ ఫ్లాన్ రోడ్లు కారణంగా భూమి కోల్పోయిన వారికి ఫిబ్రవరి నాటికి టిడిఆర్ బాండ్లు అందించినున్నట్లు ఆయన తెలిపారు. తిమ్మినాయుడుపాలెం హరిజనవాడ స్మశాన వాటిక సమస్య పరిష్కారానికి అటవీ భూమికి ప్రత్యామ్మాయ భూమి ఇచ్చే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. 22ఏ సమస్య ను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన కోరారు. పాన్‌చెరువు ఆక్రమణలను తొల గించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, క్లస్టర్ ఇన్చార్జీలు బిజి కృష్ణయాదవ్, పులుగోరు మురళీ, శ్రీధర్ వర్మ, వెంకటరత్నం, మన్యం శ్రీనివాసులు, కార్పోరేటర్లు అనిల్, రాధా రెడ్డి, అన్నా అనిత, వరికుంట్ల నారాయణ, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, సుభాషిణి, బాబ్జీ, వంశీ, మధులత, రాధా, చందన, బద్రీ, నైనార్ శ్రీనివాసులు, హేమకుమార్, కెఎంకే లోకేష్, పగడాల మురళీ, పుట్టా ఆనంద్, వినోద్, లోకేష్, ఆముదాల తులసి లు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి జైలు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** 2021లో కార్వేటి నగర్ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నిందితునికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.4500 జరిమానా విధించినట్లు ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కార్వేటినగరం 686/2021 304, 338,337, 279 నిందితుడు పేరు పి.సురేష్ సదాశివయ్య కండ్రిగ గ్రామం, ఏర్పేడు మండలం, వారిణి ఫస్ట్ క్లాస్ పుత్తూరు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వారు నిందితుడికి రెండు సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష విధించారు. జరిమాన రూ.4,500లు విధించినట్లు ఆయన తెలిపారు.



## ఐఎంఏఎస్‌డబ్ల్యుసి, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా డాక్టర్ యుగంధర్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇండియన్ మెడికల్ అసోషియేషన్ (ఎస్ డబ్ల్యుసి)స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబరుగా డా ఇ.యుంగంధర్‌ను నియమించారు.గత రెండు సంవత్సరాలుగా పలమనేరు ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్న డా.ఇ.యుంగంధర్ చేసిన సమాజ సేవలు ఫ్రీ మెడికల్ క్యాంప్స్, డాక్టర్ల న్యాయమైన డిమాండ్ల కొరకు పోరాటం, డాక్టర్స్‌కు నెల వారి (సీఎంఈ) కంటిన్యూ మెడికల్ ఎడ్యుకేషన్ నిర్వహించారు. దీనిని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోషియేషన్ శాఖ గత నెల నవంబరు 23వ తేది గుంటూరు నందు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి బెస్ట్ ప్రెసిడెంట్‌గా అవార్డును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోషియేషన్ శాఖ (ఎస్‌డబ్ల్యుసి) స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబరుగా నియమించారు. పలువురు వైద్యులు ప్రముఖులు డాక్టర్ యుగంధర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



## సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయల విక్రయం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలను సోమవారం మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో పిఆర్‌పి భువ నేశ్వరి స్టాల్‌ను ఏర్పాటు చేసి కూరగాయలు విక్రయించారు. ఆమె మాట్లాడుతూ రసాయ నిక ఎరువులకు బదులుగా ఘన జీవామృతం ద్రవ జీవామృతంతో పండించి వాటిని ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శివకుమార్, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, ఎంపీసీ రెడ్డి కుమారి, అరుణ, ఐసిఆర్‌పిఎస్ భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, గంగోజమ్మ, గంగులమ్మ, శివకుమార్‌లు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీకి నూతన ట్రాక్టర్ మంజూరు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:**మండలంలోని తుమ్మలగుంట గ్రామపంచాయతీకి సోమవారం నూతన ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే నాని అందజేశారు. స్వయంగా ఎమ్మెల్యే ట్రాక్టర్‌కు పూజలు చేసి కొంత దూరం డ్రైవింగ్ చేసి పంచాయతీ సర్పంచ్, కార్యదర్శికి అందజేశారు. గత ప్రభుత్వంలో పంచాయతీ అభివృద్ధి కుంటుపడిందని, పంచాయితీ ఉందని పూర్తిగా మర్చిపోయారని సర్పంచులు ఎంపీటీసీలు వాపోయినారు. కూటమి ప్రభుత్వం తుమ్మల గుంటను అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తుందన్నారు.



## ఎమ్మెల్యే థామస్ సమక్షంలో టిడిపిలోకి మాజీ సర్పంచ్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇనాం కొత్తూరు పంచాయతీ మాజీ సర్పంచ్ పుల్లూరు ఢిల్లీ రెడ్డి సోమవారం ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ సమక్షంలో చేరారు. ఎమ్మెల్యే ఢిల్లీ రెడ్డి కితెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథరెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కె.చంగల్రాయ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ కార్యదర్శి బి రమణారెడ్డి, ఇనాం కొత్తూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు పి ధర్మారెడ్డి, నాయకులు మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.



## కార్మికుల ఆందోళనపై అధికారుల నిర్లక్ష్యం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు ఆర్టీసి డిపో అధికారుల అవకతవకలపై కార్మికుల ఆందోళనపై ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడం దారుణమని ఎస్డబ్యుఎఫ్ నాయకులు ఆరోపించారు. పన్నెండు రోజులుగా ఆందోళన చేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవమరిస్తున్నన్లు ఆరోపించారు. డిపోమేనేజన్ పక్షపాతంతో కార్మికులపై చర్యలు తీసుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. గూడూరుడిపో కండక్టర్,డ్రైవర్లు అక్రమ సస్పెన్షన్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రోజు దీక్షల్లో మహిళా సభ్యులైన వినీల, వి.రుక్మిణమ్మ, ఎస్.డి జబీనలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.రాము, కె.ఎస్.మణ్యం, జి.వి.రమణయ్య, ఎన్.ఎం.కృష్ణ, డి.శ్రీధర్, ఏ.అంకయ్య, ఎస్.కె.బాషా, సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.వి.రమణయ్య, యస్. సురేష్, గుర్రం రమనయ్య, ఆటో కార్మిక సంఘం నాయకులు వి.భాస్కర్ రెడ్డిలు పాల్గొన్నారు.



## ఘనంగా నరువి హాస్పిటల్స్ వ్యవస్థాపక దినోత్సవం



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర సమీపంలోని తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాలో గల నరువి హాస్పిటల్స్ వ్యవస్థాపక దినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పహ నరువి హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జీవీ సంపత్ పాల్గొన్నారు. వాతావరణం మార్పులు వల్ల ఏర్పడే వ్యాధుల రివర్స్ కు సమాజం సహకరించాలని నరువి హాస్పిటల్స్ చైర్మన్డాక్టర్ జీవి సంపత్ పిలుపునిచ్చారు. వేలూరులోని నాణ్యమైన మెరుగైన నాణ్యమైన చికిత్సను అందించే నరువి హాస్పిటల్స్ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. ఇందులో సహజ వనరులను పరిరక్షించడం, ప్రపంచ సామరస్యాన్ని పెంపొందిచడం, మతపరమైన సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడం, మత్తుపదార్థాలను వ్యతిరేకించడాన్ని వ్యవస్థాపక దినోత్సవంలో ప్రధాన అంశాలుగా నిలిచాయి. నరువి హాస్పిటల్స్ ఛైర్మెన్, వ్యవస్థాపకుడు డాక్టర్ జీవి సంపత్ పలు అంశాలకు సంబంధించి నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పు కోసం అవకాశం ఉన్నచోట్ల మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. దీంతో ప్రపంచ హానికరమైన ప్రభావాలను రివర్స్ చేయాల్సిన సమయం ఆసన్నమైందని, దీని వల్ల సహజ నీటివనరుల క్షీణతను తగ్గించవచ్చునన్నారు. దీనికి గాను తమిళనాడు ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలు చేపడుతుండగా, నరువి హాస్పిటల్స్ తన వంతు సహకారం అందజేస్తూ నీటి వనరులను సంరక్షిస్తోందని తెలిపారు. దీంతో పాటు మత్తుపదార్థాలను ఉపయోగాన్ని అణిచివేత దిశగా చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరువి హాస్పిటల్స్ వైస్ ఛైర్ పర్సన్, అనితా సంపత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పాల్, జనరల్ మెడిసన్ హెడ్ డాక్టర్ కురియన్ థామస్, ఈఎస్టీ హెడ్ డాక్టర్ మేరీ కురియన్, న్యూరాలజీ హెడ్ డాక్టర్ చిత్రాంబలం, జనరల్ మెడిసన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ గుణశేఖరన్, ఇతర డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ విద్య వందన సమర్పణ చేశారు.

## సాయి విద్యానికేతన్‌లో ఘనంగా గణిత దినోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్ మాట్లాడుతూ గణిత మేధావి ప్రపంచం మెచ్చిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం గణిత దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. పిల్లలు అనేక రకాల గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. గణితం సబ్జెక్టు పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థి గణితంను నిజజీవితంలో అలవాటు చేసుకోవాలన్నారు. గణిత ప్రాజెక్టులలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున మాట్లాడుతూ సాయి విద్యానికేతన్ పాఠశాల విద్యారులకు ఓవర్ ఆల్ డెవలప్మెంట్ అనే కాన్సెప్ట్‌తో అన్ని విషయాలలో అవగాహన ఉండాలన్నారు. ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు మొహాశీనా, భానుప్రియ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతవరం గ్రామంలోని రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ రైతు దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులను వరి పొలాల్లోకి తీసుకెళ్ళి రైతు యొక్క గొప్పతనాన్ని వివరించారు.వరి పొలంలో విద్యార్థుల యొక్క నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ యల్లసిరి బాల చెన్నయ్య మాట్లాడుతూ మన 5వ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జన్మదినమైన ఈ రోజు జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని చరణ్ సింగ్ చేసిన రైతు ఉద్యమాలు గురించి విద్యార్థులకు మరియు రైతులకి వివరించారు. అంతే కాకుండా అందరూ సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించి ఈ పర్యావరణాన్ని కాపాడాలని రైతులందరిని కోరారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా కలుగు ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రేస్ స్కూల్ ప్రెసిడెంట్ గుమ్మడి వెంకట సుబ్బయ్య, కరస్పాండెంట్ యల్లసిరి బాల చెన్నయ్య, రైతులు, విద్యార్థులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## చియ్యవరం మాజీ సంఘమిత్రపై పోలీస్ ఫిర్యాదుకు సిఫార్సు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:**మండలంలోని చియ్యవరం గ్రామంలో స్త్రీనిధి నిధుల రికవరీ క్యాంప్‌ను అధికారులు నిర్వహించారు. ఈ గ్రామంలో గతంలో పనిచేస్తున్న సంఘమిత్రలు బ్యాంక్ స్త్రీనిధి రుణాలు సభ్యుల వద్ద కట్టించి బ్యాంక్‌కు జమ చేయలేదని ఆరోపణలు రావడంతో అప్పట్లో వెలుగు పిడి విచారణ కమిటీని వేసి గ్రామంలో విచారణ చేసి ఇద్దరు సంఘ మిత్రలు కలిసి సుమారు రూ.2.16కోట్లు నిధులు దుర్వినియోగం చేసినట్టు తేల్చారు. అయితే అందులో ఇప్పటి వరకు కేవలం రూ.54లక్షలే వారు చెల్లించినట్టు అధికారులు తేల్చారు. ఇవాళ స్త్రీనిధి జిల్లా అధికారులు గ్రామానికి విచ్చేసి మహిళలుతో సమావేశమయ్యారు. వారు స్త్రీనిధి రుణాల్లో ఇంకా సుమారు రూ.13లక్షలు దుర్వినియోగం అయిన నిధులు ఉన్నాయని అధికారులు తెలిపారు. అందుకు మహిళలు నిధులు దుర్వినియోగం చేసిన మాజీ సంఘమిత్రలపై చర్యలు తీసుకోవాలని కోరగా విచారణ నివేదికపై అధికారులకు పంపించామని గ్రామ సంఘం బైలా అనుసరించి గ్రామానికి చెందిన డబ్బు దుర్వినియోగం అయ్యింది కాబట్టి గ్రామసంఘం సిబ్బందిపై చర్యలు తీసుకునే అధికారం గ్రామ సంఘం సభ్యులకే ఉంటుంది. వారికి ఇచ్చిన గడువు లోపు రికవరీ చెల్లించలేదు కనుక గ్రామ సంఘం వారే పోలీసులకు ఫిర్యాదు చేసే అధికారం ఉన్నందున ఆ ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందుకు గ్రామస్థులు అందరూ అంగీకరించారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఏజిఎంలు హేమంత్ కుమార్, మునిరత్నం, తొట్టంబేడు ఏపీఎం ఇందిరాగాంధీ, స్త్రీనిధి మేనేజర్లు వనజ, మురళీకృష్ణ, మల్లేశ్వరయ్య, స్థానిక నాయకులు కృష్ణయ్య, వెంకటరమణ, రాజనాల, పెంచలయ్య, అలంకార్‌లు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కార దిశగా రెవెన్యూ సదస్సులు : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. తిరుపతిలోని తిమ్మినాయుడు పాలెం గ్రామము నందు సోమవారం రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులతో రైతులు, ప్రజల భూ సమస్యలకు, రెవెన్యూ సమస్యలకు చక్కటి పరిష్కారం లభిస్తోందని ఆయన తెలిపారు. రైతులు తమ సమస్యలపై రెవెన్యూ




కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను వారి గ్రామాల్లోనే అధికారులు వచ్చి నిర్వహిస్తున్నరని, తప్పకుండా ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద రైతుల అభ్యున్నతికే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ప్రవేశపెట్టిందని అన్నారు. రెవిన్యూ సదస్సులో వచ్చినటువంటి అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తిమ్మినాయుడు పాలెంలో నేడు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 70 అర్జీలు రావడం జరిగిందని వీటిని త్వరితగతిన పరిశీలించి పరిష్కారం చూపాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యేతో పాటు రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్, తహశీల్దారు భాగ్యలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ, పలువురు ప్రజా ప్రతినిధులు బి.జి.కృష్ణ యాదవ్, పులిగోరు మురళీ కృష్ణరెడ్డి, శ్రీధర్ వర్మ, మన్యం శ్రీనివాసులు, కాయం వెంకటరత్నం, రవి శేఖర్ రెడ్డి, నరేష్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, విజయ్, షణ్ముగం, భీమరాజు, రాజా రెడ్డి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీకి విశేష స్పందన

**- ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పి.ఎస్.మునిరత్నం**
**- దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉపకరణాల పంపిణీకి అర్హత గుర్తింపు**
**- కేంద్ర ప్రభుత్వ సహకరం తో ఎఎల్ ఐఎంసీఓ సంస్థ ద్వారా ఉచితంగా ఉపకరణాల పంపిణీ : కడా పిడి వికాస్‌మర్మత్**

**కుప్పం,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ సహకరంతో ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ద్వారా దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని ఏపిఎస్ ఆర్ టిసి వైస్ ఛైర్మన్ పి.ఎస్. మునిరత్నం పేర్కొన్నారు. సోమవారం కుప్పం నియోజకవర్గం పరిధిలోని కుప్పం, గుడుపల్లి మండలాలకు సంబంధించి దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉపకరణాల పంపిణీకి అర్హత గుర్తింపు కార్యక్రమం కుప్పం జెడ్ పి హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ పి ఎస్ఆర్టిసి వైస్ ఛైర్మన్ తో పాటు కడా పిడి వికాస్ మర్మత్, కుప్పం ఆర్డిఓ శ్రీనివాసరాజు, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ ఏడి ఏ.వై.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపిఎస్ ఆర్టిసి వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ద్వారా సదరం సర్టిఫికేట్ లోని అర్హత మేరకు దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాల పంపిణీ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. వయోవృద్ధులకు ఆధార్ కార్డ్ ఆధారంగా 60 సం.ల పైబడిన వారికి సహకరం అందిస్తామన్నరు. కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి సదా అందుబాటులో ఉంటామన్నారు. కడా పిడి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గం కుప్పం, గుడుపల్లి మండలాలకు చెందిన దివ్యాంగులు, వయోవృద్ధులకు వారి అవసరం మేరకు వైద్య నిపుణుల ద్వారా అర్హతను గుర్తించి వారికి అవసరమైన కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల సైకిల్, వాకింగ్ స్టిక్స్, తదితర ఉపకరణాలను మంజూరు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ద్వారా నిర్వహించడం జరుగుతున్నందన్నారు. అర్హత గుర్తించిన ఒకటిన్నర నెల లోపు పూర్తి స్థాయిలో ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు.

కుప్పం నియోజకవర్గానికి సంబంధించి రామకుప్పం, శాంతిపురం మండలాలలో ఈ నెల 24న క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని, అవసరమున్న వారు సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ ఏడి మాట్లాడుతూ కుప్పంలో నిర్వహించిన శిబిరంలో 815 మంది హాజరు కాగా అందులో 687 మంది సహాయ ఉపకరణాల నిమిత్తం అర్హత కలిగి ఉన్నారని తెలిపారు.





## జనవరి 5న స్థానికులకు

# శ్రీవారి దర్శనం టోకెన్ల జారీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి దర్శనార్థం తిరుపతి స్థానికులకు 2025, జనవరి 5న స్థానిక దర్శన కోటా టోకెన్లను టిటిడి జారీ చేయనుంది. గత టిటిడి బోర్డులో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి నెలా మొదటి మంగళవారం స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించనున్నారు. 2025, జనవరి 7వ తేదీ మొదటి మంగళవారం స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు జనవరి 5న (ఆదివారం) తిరుపతి మహతి ఆడిటోరియంలోని కౌంటర్లలోను, తిరుమల బాలాజీ నగర్ లో శ్రీవారి దర్శన టోకెన్లు జారీ చేయనున్నారు. తిరుపతి అర్బన్, రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలతో పాటు తిరుమలలోని స్థానికులు తప్పనిసరిగా తమ ఒరిజినల్ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందవలసి ఉంటుంది.

# అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం

**తిరుమల మేజర్ న్యూస్:** తిరుపతి లక్కీ ఫర్ యు ఎగ్జిమ్స్ కంపెనీకి చెందిన భక్తుడు సూర్య పవన్‌కుమార్ సోమవారం టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు ఒక కోటి 10 వేల 116 రూపాయలు విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను అదనపు ఈవో అభినందించారు.





# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 243 అర్జీలు

**- జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలని, రీ ఓపెన్ లేకుండా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పాటు డి ఆర్ఓ నరసింహులు తదితర అధికారులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు :** రెవెన్యూ -153, పంచాయతీ రాజ్ -25, ఏపీఎస్ఆర్టీసీ -1, పోలీస్ శాఖ -8, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్- 11, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్-11, స్కూల్ ఎడ్యుకేషన్ -2, పౌరసరఫరాల శాఖ -5, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్-2, డ్వామా - 4, అటవీ శాఖ - 4, వికలాంగుల శాఖ - 1, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ -1, ఏపీ ఎస్పీడీసీఎల్ - 2, మెడికల్ ఎడ్యుకేషన్-2, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్- 1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ -2, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -1, సోషల్ వెల్ఫేర్ -1, టిటిడి -1, కోపరేటివ్ సొసైటీ -1, ఏపీఐఐసీ-1, ఎండోమెంట్ -1, బీసీ వెల్ఫేర్-1 వెరసి మొత్తం 243 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# సకాలంలో పీజీఆర్ఎస్ వినతులు పరిష్కరించాలి

**- సహాయ కమిషనర్ ఎ. ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందే వినతులను సకాలంలో పరిష్కరించాలని సహాయ కమిషనర్ ఎ. ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి వినతులు స్వీకరించారు. పలు సమస్యలపై సహాయ కమిషనర్ అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. ఫిర్యాదులు, వినతులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. గతవారం అందిన అర్జీల పరిష్కారంపై సమీక్షించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ -4, ప్రజారోగ్య విభాగం-2 చొప్పున మొత్తం ఆరు వినతులు అందాయి. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని, వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



# వసతులు కరువు .. దివ్యాంగులకు తప్పని పాట్లు

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం దివ్యాంగులకు ఉపకార వేతనాలు ఇచ్చి వారిని సాధారణ మనిషిలా తయారు చేయాలని ఉద్దేశంతో చేపట్టిన (దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ) కార్యక్రమం కుప్పంలో విమర్శలకు దారితీసింది. ప్రభుత్వం ఉపకార వేతనాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సోమవారం కుప్పం బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికారులు వారం రోజులు పాటు కుస్తీపడి పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. దీంతో సోమవారం ఉదయం పెద్ద ఎత్తున 815 మందికి పైగా వివిధ రకాల అంగవైకల్యాలతో ఉపకార వేతనాలు పొందాలని సోమవారం ఉదయం 10 గంటలకల్లా కుప్పం పట్టణం చేరుకున్నారు. సరైన రవాణా వసతులు లేకపోవడంతో నానా అవస్థలు పడి 20,30 కిలోమీటర్ల పైన నుంచి దివ్యంగులు ఇక్కడికి చేరుకున్నారు. బాలుర ఉన్నత పాఠశాల వద్దకు చేరుకున్నప్పటికీ లోనికి వెళ్లేందుకు వీల్ చైర్లు,సరైన సదుపాయం లేకపోవడంతో దివ్యాంగులతో పాటు వచ్చిన సహాయకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు.కొంతమంది అయితే సహాయం చేయాల్సిందిగా వచ్చి వెళ్లే వారిందరిని అడుక్కోవడం చూపర్లకు కన్నీరు తెప్పించింది.అధికారులు ఎక్కడ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయలేదు.815 మంది దివ్యాంగులు నడవలేని స్థితిలో ఇక్కడికి వచ్చిన అక్కడ కేవలం 5,6 వీల్ చైర్లు మాత్రమే ఉండడంతో వాళ్లు పడ్డదిప్పలు వర్ణనాతీతం. ఉన్న ఐదు చేర్లు తోసేందుకు సరైన అవగాహన లేని వ్యక్తులను నియమించకపోవడంతో దివ్యాంగులు పడుతూ లేస్తూ శిబిరానికి రావలసి వచ్చిందనీ ఆవేదన చెందారు.

- కుప్పం ఉపకార వేతనాల అందజేత కార్యక్రమంలో లోటు పాట్లు
- వీల్ చైర్ లేక అవస్థలు పడ్డ దివ్యాంగులు
- ఆవేదన వ్యక్తం చేసిన దివ్యాంగులు



మున్సిపల్ కార్మికులు ఒక్కొక్క వీల్ చైర్ కు ఇద్దరి సహాయకులు ఉండి దివ్యంగులను తరలించారు.సరైన రీతిలో నీరు,భోజనం వసతి లేకపోవడంతో దివ్యాంగులు తిరుగు ప్రయాణంలో తిట్ల దండకం వల్లిస్తూ వెళ్లారు.దీంతోపాటు పాఠశాలలో స్థలం సరిపోకపోవడంతో నిలబడి,కూర్చొని రిజిస్ట్రేషన్ చేసుకోవలసి వచ్చింది. రిజిస్ట్రేషన్లకు కావలసిన పత్రాలపై ఎలాంటి ప్రచారం లేకపోవడంతో దివ్యాంగులు తీర శిబిరం వద్దకు వచ్చి వీస్తు పోవాల్సి వచ్చింది. అధికారులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, నేటివిటి సర్టిఫికేటు, ఫోటోలు లాంటి ధ్రువీకరణాలు అధికారులు కోరడంతో దివ్యాంగులు విస్తూ పోవాల్సి వచ్చింది. చాలామంది సర్టిఫికెట్ లేక వచ్చి తమ వారి ద్వారా తప్పించుకుని నానా ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

**అధికారులు ఇప్పటికైనా మేలుకోవాలి...**

అధికారులు కుప్పం శిబిరంలో జరిగిన లోటుపాట్లను సరిదిద్దుకొని ఇంక పై జరిగే శిబిరాలలో ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని దివ్యాంగులు కోరారు. దివ్యాంగులు 20 కిలోమీటర్ల నుంచి రవాణా వసతులు లేక ఇబ్బందులు పడ్డారని ఆయా పంచాయతీ కేంద్రాల కైనా ప్రభుత్వ వాహనాలను పంపించి దివ్యాంగులను తరలిస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా శిబిరంలో దివ్యాంగులకు సరిపడా వీల్ చైర్లు, చేర్లు, తాగునీరు, భోజనం వసతి, ఫ్యాన్లు కల్పించాలని కోరడం జరిగింది.అదేవిధంగా ఎలాంటి ధ్రువపత్రాలు కావాలో ముందస్తుగా పేర్కొంటే చాలా అనుకూలంగా ఉంటుందని దివ్యాంగులు కోరారు.

## గంజాయి కేసులో ఇద్దరు అరెస్ట్ : 17 కిలోల గంజాయి స్వాధీనం

**- సిఐ సురేంద్ర నాయుడు**

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరులోని తిరుపతి, చెన్నై జాతీయ రహదారి పున్నమి సర్కిల్ వద్ద డిఎస్ పి రవి కుమార్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ అశోక్ రెడ్డి సమక్షంలో తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లాలోని విలుపురంకు చెందిన ఎం. మణి కుమారుడు ఎం. ప్రభాకరన్ (25), తిరుపూర్ జిల్లాకు చెందిన మామి మేఘాద్రి (35)లు గంజాయి విక్రఇస్తూ ఉండగా అరెస్ట్ చేశామని సిఐ సురేంద్ర నాయుడు తెలిపారు. వారి వద్ద నుంచి సుమారు 2 లక్షల 55 వేల రూపాయలు విలువ చేసే 17 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామన్నారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది హెడ్ కాని స్టేబుళ్లు బి. రవి, టిఎం రామ మూర్తి, కానిస్టేబుళ్ళు సిఎం ఏకాంబరం, బాలకృష్ణ, కే. యమునలు పాల్గొన్నారని సిఐ తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 32 వినతులు

**- అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 32 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 32 మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు అందించారు. అందులో ముఖ్యంగా కొర్లగుంట నందు డ్రైయినేజీ కాలువలు ఏర్పాటు చేయాలని, ప్రజలకు వైద్య పరీక్షలు చేయించాలని కోరారు, ప్రభుత్వ ఇంటి కొరకు దరఖాస్తు చేసుకున్నామని, ఆ నగదు ఇప్పించాలని, రోడ్డు విస్తరణకు తమ స్థలం తీసుకున్నా రని టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, ఓ వ్యక్తి డి.కె.టి. స్థలంలోని కాలువపై అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్నారని ఆపు చేయాలని, సుబ్బారెడ్డి నగర్ నందు డ్రైయినేజీ కాలువకు తవ్విన గుంత పూడ్చాలని, గొల్లవాని గుంట, రాజీవ్ నగర్ నందు డ్రైయినేజీ కాలువలు ఏర్పాటు చేయాలని, శ్రీనివాస సేతు పిల్లర్ 24 వద్ద గుంత పూడ్చాలని, పాత రేణిగుంట రోడ్డు రిలయన్స్ మార్ట్ వద్ద చెత్త వేస్తున్నారని నివారించి శుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, వెటర్నరీ డాక్టర్ నాగేంద్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి.ఈ.లు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ

**- హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్ ఆదేశాల మేరకు విస్తృతంగా హెల్మెట్ , ట్రాఫిక్ నిబంధనలపై పై అవగాహన ర్యాలీ నిర్వహించారు తిరుపతి వెంకటగిరి పోలీసులు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుపతి వెంకట గిరి పోలీసులు సోమవారం సాయంత్రం నగరంలో వాహనదారుల కు, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వాడకం, భద్రత, ఆవశ్యకతను తెలియచేస్తూ విద్యార్థులతో అవగాహణ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు ఎల్లప్పుడూ హెల్మెట్ ధరించాలనీ, ద్విచక్ర వాహనదారులు ఎల్లప్పుడూ హెల్మెట్ ధరించి ఇతరులకు ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు.






**ట్రాఫిక్ నిబంధనలు:** రోడ్లపై విధిగా ఇండికేటర్ సిగ్నల్ వ్యవస్థను పాటించాలి. రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాలను నిలపరాదు. రోడ్డుకి పూర్తి ఎడమవైపున మాత్రమే వాహనాలను నిలిపాలి. రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే డయల్ 112 లేదా కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్: 8099999977 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి పోలీస్ సిబ్బంది, ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## "తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్"లో.. గుండ్లూరు సుబ్రహ్మణ్యంకు చోటు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ ఉద్యోగి అయిన గుండ్లూరు సుబ్రహ్మణ్యం కు "తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్"లో చోటు దక్కింది. ఈ మేరకు సోమవారం విజయవాడ "తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ"జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ఉభయ తెలుగు రాష్ట్రాల లో వివిధ రంగాలలో నిష్ణాతులైన పలువురు కళాకారులను గుర్తించారు. విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో నిర్వహించిన బృహత్తర కార్యక్రమంలో తాజాగా విజయవాడ బుడమేరు వరద గల్లంతు గురించి,ఆ సాధక బాధల గురించి గుండ్లూరు సుబ్రహ్మణ్యం తానే స్వయంగా పాట రచించి,ఆ పాటను తానే స్వయంగా పాడి కవులు అందరిని శోకసంద్రములో నింపారు.ఆ వరద కారణంగా ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను కంటికి కనిపించినట్లు, ఇప్పుడే మనం ముందు జరిగినట్లు పాట పాడి అందరి మనసులను దోచాడు.దీనికిగాను ఆయనకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ జ్ఞాపికను మెమెంటోను అందజేసి,శాలువా గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమస్త జాతీయ చైర్మన్ డాక్టర్ యువి.రత్నం,జాతీయ కన్వీనర్ డాక్టర్ ధన సి. ఉషారాణి,తెలుగు శాఖ అధిపతి డాక్టర్ బాలచందర్ సారే,డాక్టర్ చివుకుల సాంబశివరావు పాల్గొన్నారు.



## తిమ్మి నాయుడుపాలెం రెవెన్యూ సదస్సుకు 70 అర్జీలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిమ్మినాయుడు పాలెం గ్రామంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 70,అర్జీలు అందాయి. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అధికారులు ప్రతి బాధితుల ఫిర్యాదును స్వయంగా విని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామ మోహన్, భాగ్య లక్ష్మి తహసీల్దారు, రెవిన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పార్లమెంట్ అధ్యక్షులునరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, క్లస్టర్ ఇంచార్జిలు కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు పులిగోరు మురళీ కృష్ణరెడ్డి, శ్రీధర్ వర్మ, మన్యం శ్రీనివాసులు, కాయం వెంకటరత్నం, రవి శేఖర్ రెడ్డి, నరేష్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, విజయ్, షణ్ముగం, భీమరాజు, రాజా రెడ్డి, హేమంత్ పాల్గొన్నారు.

## శివయ్య సేవలో హైకోర్టు జడ్జి గుణరంజన్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి చల్ల గుణరంజన్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి,12 అడిషనల్ డిస్టిక్ జడ్జి శ్రీనివాస్ నాయక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరిబాబు యాదవ్. పిఆర్ఓ రవి పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి విక్రమ్ కళాశాలలో జాబ్ మేళా

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం విక్రమ్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ. ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్. సీడ్ ఆఫ్. డిఆర్‌డిఏ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదిన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు విక్రమ్ కళాశాల ప్రిన్సిపల్ పట్టాభి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొత్త కోనేరు పక్కన గల విక్రమ్ డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గంటలకు జాబ్‌మేళా ప్రారంభమవుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలైన ఇసుజు మోటార్స్ ఇండియా. ఫోర్ట్ మేనేజ్‌మెంట్. అపాచ్ ఫుట్‌వేర్ ఇండియా తదితర కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకుంటాయన్నారు. 10వ తరగతి. ఇంటర్మీడి యట్ లేదా ఐటిఐ. డిప్లమా. ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత అయిన యువతీ యువలు ఈ జాబ్‌మేళాలో పాల్గొన వచ్చునని చెప్పారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే యువ తీ యువకులు ఆధార్‌కార్డు జిరాక్స్, విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్స్ జిరాక్స్, బయోడేటా ఫారమ్‌తో జాబ్‌మేళాకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా రిజిస్ట్రేషన్ లింక్ ఎన్ఎఐపియుఎన్‌వైఎఎం.ఎపి.జిఓవి.ఐఎన్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని విక్రమ్ కళాశాల ప్రిన్సిపల్ పట్టాభి తెలిపారు.

## వైకాపా పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** చంద్ర బాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ ఎన్నికలకు ముందు విద్యుత్ భారాన్ని మోపం అని చెప్పి అధికారంలోకి వచ్చారు, అధికారం లోకి వచ్చిన తరువాత రెండు విడతలగా 15 వేల కోట్ల రూపాయల విద్యుత్ భారా న్ని ప్రజలపై మోపారు. ప్రతి పేదవాడి ఇంటికి 200యూనిట్లు ఉచితంగా విద్యు త్ ఇవ్వాలి. సూపర్ సిక్స్‌లో ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రతి నెలా డైవర్ట్ చేస్తున్నారు, ప్రజలు మీపై ఆగ్రహంతో ఉన్నారు, మీపై వ్యతిరేకత ఉన్నది. అబద్దపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడు ఒక్క హామీని నెరవేర్చలేదు. ప్రజల పై విద్యుత్ భారాన్ని మోపి, ధరలు పెంచి వారి నడ్డివిరుస్తోంది కూటమి ప్రభుత్వం. ప్రజల పక్షాన పోరాడేందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంటుంది. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఏ విధంగానైతే పోరాటాలు చేశారో అదేవిధంగా మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం. డిసెంబర్ 27వ తేదీ విద్యుత్ కార్యాలయాల్లో పెరిగిన విద్యుత్ ఛార్జీల పై వినతి పత్రాన్ని ఇస్తాం, కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి , మేయర్ డాక్టర్ శిరీష, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టండి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం ముక్కరవాణి పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గంగమాంబ పురం గ్రామంలో ప్రభుత్వ భూమి 202 /5 5బీ 60 సెంట్లు ప్రభుత్వ భూమి కలదు. ఆ భూమిలో 3:78 సెంట్లు ఇతరుల ఆక్రమించుకొని చెరుకు పంటను సాగు చేసుకుంటున్నారని తాసిల్దార్‌కి గ్రామ స్తులు వినతిపత్రం చేశారు. మా సమస్య పరిష్కరించండి. వెం టనే సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమి కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## దోపిడీకి పాల్పడిన వారికి శిక్షలు తప్ప : టీడీపీ నేత నరసింహ యాదవ్



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** గత వైకాపా హ ఐదేళ్లు.. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను వారికి అనుకూలంగా మార్చుకొని అడ్డగోలుగా దోచుకున్నారని,దోపిడీకి పాల్పడిన ఎంతటి వారినైనా శిక్షిస్తామని తిరుపతి పార్లమెంటు డివిజన్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తిరుపతి పార్లమెంటు డివిజన్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలలో ఇప్పటివరకు రెండు లక్షల 50 వేలకు పైగా ప్రజలు తెలుగుదేశంపార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నారన్నారు. డిసెంబర్ 31వరకు పార్టీ సభ్యత్వ నమోదుకు ఆఖరి గడువుగా ప్రకటించిందని, తిరుపతి పార్లమెంటు డివిజన్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలు, నియోజకవర్గ, మండల, గ్రామపంచాయతీ కమిటీ వారు సభ్యత నమోదు కార్యక్రమాన్ని మరింత బలోపేతంగా చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సభ్యత నమోదు వలన కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని విజ్ఞప్తి చేశారు.గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయంలో టిటిడి,తిరుపతి నగరపాలక సంస్థ,తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థలలో భారీగా అవకతవకలు జరిగాయని,టిటిడిలో శ్రీవాణి ట్రస్టు పేరుతో అడ్డగోలుగా నిధులు మళ్లింపు జరిగిందని, అదేవిధంగా తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థలో 250 కోట్లకు పైగా తుడా ఆస్తులను అమ్మి ఇష్టానుసారం అమ్మి దుర్వినియోగం చేశారని,దీని ఫలితంగా 70 కోట్ల మేర తుడా ఒడిలో కొనసాగుతుందని చెప్పారు.తుడాలో ఉన్న ఫిక్స్ డిపాజిట్లను కూడా కరగదీసేసారని విమర్శించారు. భయంలేదని వైకాపా వారు చెబుతున్నారని,బరితెగించిన వారికి భయం ఎక్కడ ఉంటుందని, చట్టం నుండి ఎవరు తప్పించుకోలేరని స్పష్టం చేశారు. అన్ని విచారించి సొంత వారికి వారి ఆస్తులను చేర్చే కార్యక్రమం రెవెన్యూ సదస్సుల ద్వారా చేపట్టామన్నారు. వాస్తవాలకు అనుగుణంగా తిరుమలలో కూడా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యాలయ కార్యదర్శి మనోహరాచారి, ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చందన స్రవంతి,బీసీ సెల్ అధ్యక్షుడు రవిశంకర్ యాదవ్ పాల్గొన్నారు.

## గంగా ప్రసాద్ మీద అసత్య ఆరోపణలు తగవు



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్ పై సాక్షి పత్రికలో వచ్చిన కథనంలో తప్పుడు ఆరోపణలు ఖండిస్తూ తడ మండలం కాదలూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వేలూరు చంద్రయ్య సోమవారం తీవ్రంగా ఖండించారు. మీడియా సమావేశంలో వేలూరు చంద్రయ్య మాట్లాడుతూ కొండేపాటి గంగా ప్రసాద్ నాలుగు నియోజకవర్గాలను గెలిపించుకున్న వ్యక్తి అని, ఆయన ఒకరికి సహాయం చేసే వ్యక్తి గాని ఒకరి వద్ద చేయి చాసే వ్యక్తి కాదని,విజయవాడలో వరద బాధితులకు తన వంతు సహాయంగా కోటి రూపాయలు సహాయం చేశారని, సూళ్లూరుపేట నియోజకవర్గం లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సుమారు 13 లక్షలు మంజూరు చేపించిన వ్యక్తిని అని అటువంటి వ్యక్తి మీద తప్పుడు ఆరోపణలు చేస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యూత్నాయకులు వేలూరు మధు, కాదలూరు సర్పంచ్ రామ్మూర్తి మాట్లాడుతూ కొండేపాటి గంగా ప్రసాద్ మీద వచ్చిన ఆరోపణల మీద మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ తప్పుడు ఆరోపణలు ఇంతటితో మానుకోకపోతే వాళ్లపై లీగల్‌గా కోర్టుకి వెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు సర్పంచ్ వేలూరు మస్తానమ్మ,దార రవి, శేషయ్య, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## నగరిలో లోపించిన పారిశుద్ధ్యం: దోమలే హల్‌చల్



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపల్ లో ఎక్కడచూసిన దోమలు సైన్య విహారం చేస్తున్నాయి. నవంబర్ అంటేనే చలికాలం మొదలవుతుంది దానికితోడు వర్షం ఎక్కువుగా కురవడంతో వర్షపునీరు నిలడంతో దోమల బెడద ఎక్కువుగా వుంది. ఈ దోమ కాటుకు పెద్ద వాళ్ళ నుండి చిన్నపిల్లల వరకు అనారోగ్యం బారిన పడుతున్నారు ఏ హాస్పిటల్ చూసిన టైఫాయిడ్, మలేరియా, విష జ్వరాలతో కిక్కిరిసి పోయాయి, నగరి మున్సిపల్ అధికారులు దోమల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నగరి మున్సిపల్ పరిధిలో నున్నటి వంటి పరిసర ప్రాంతాలలో కనీసం మురికి కాలువలో ఎబెట్ ద్రావణం కానీ, బ్లీచింగ్, పిచికారి చేయాలని దీనికి సంబధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని నగరి ప్రజలు కోరుతున్నారు.

## హాస్టల్ విద్యార్థులతో సొంతింటి పనులు

**చౌడేపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నడుస్తున్నటువంటి బి.సి హాస్టల్ లో పనిచేస్తున్నటువంటి శాంతమ్మ తమ ఇంటి పనినిమిత్తం హాస్టల్ విద్యార్థులను తీసుకొని వెళ్ళి తమ ఇంటివద్ద ఇసుక,సిమెంటు పనిచేయించినట్లు సమాచారం. ఈ విషయమై బిసి హాస్టల్ వార్డన్ వెంకట్రమణను మా ప్రతినిధి వివరణ కోరగా నిజమేనని, ఈ విషయం మా దృష్టికి వచ్చినదని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి హాస్టల్ విద్యార్థుల వద్ద పనులు చేయించుకున్న శాంతమ్మను వెంటనే విధుల నుండి తొలగించాలని స్థానికులు కోరుచున్నారు.

## అభివృద్ధి సంక్షేమంమే నా లక్ష్యం టీడీపీ నేత సర్పంచ్ దొరబాబు



**కేవిబిపురం, మేజర్ న్యూస్:** తిమ్మసముద్రం పంచాయతీలో సర్పంచ్ దొరబాబు నాయుడు నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి అందులో భాగంగా సిమెంట్ రోడ్లు వేయడం ప్రారంభించారు. దొరబాబు నాయుడు దగ్గరుండి ఈ పనులు పర్యవేక్షిస్తున్నారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా అభివృద్ధి, సంక్షేమం నా లక్ష్యం అని, త్వరగా పనులు పూర్తి చేయాలనే ఉద్దేశంతోనే ఈ పని మొదలు పెట్టామని అన్నారు ఇంకా చాలా కార్యక్రమాలు త్వరలో చేయబోతున్నామన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాబునాయుడు, ఆయకట్టు ప్రెసిడెంట్ శివయ్య నాయుడు, వైస్ ప్రెసిడెంట్ శివారెడ్డి, ఆయకట్టు డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, నాయుడు వీరారెడ్డి, శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.

## కుమ్మరగుంట సమస్యలు పరిష్కరించండి

**- గ్రామస్థులు వినుత కోటాకి వినతి**



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాగాలి పంచాయతీ కుమ్మరిగుంట గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని గ్రామంలో మహిళలు సోమవారం శ్రీకాళహస్తి పట్టణం జనసేన పార్టీ నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో ఇంఛార్జి వినుత కోటాకి వినతి ఇచ్చారు. గత వారం ఎడతెరపిలేని వర్షాల కారణంగా ఇబ్బంది పడ్డప్పుడు ఆ గ్రామానికి వినుత వెళ్లి సమస్యలు ఎంపీడీవోకి తెలిపినా కూడా స్పందించలేదని గ్రామస్థులు తెలిపారు. వెంటనే ఎంపీడీవోతో వినుత మాట్లాడి గ్రామంలోని సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. స్పందించిన ఎంపీడీవో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## పీఎం హర్‌ఘర్ సూర్య పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలో పీఎం హర్‌ఘర్ సూర్య పథకం ఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు సువర్ణ అవకాశమని పలమనేరు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్నప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్లలోపు వాడుకునే ఎస్సీ,ఎస్టీ ఇంటి వినియోగదారులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోంది.అయితే ప్రధానమంత్రి హర్గర్ సూర్య పథకం కింద సోలార్ వ్యవస్థ ద్వారా విద్యుత్ పొందేందుకు అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ పథకం కింద ప్రతి ఎస్సీ,ఎస్టీ ఇంటి వినియోగదారులు సోలార్ పలకలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉచితంగా సోలార్ పలకలను ఇంటి పైకప్పున అమర్చుతారు. దీని ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ను 200 యూనిట్ల లోపు వినియోగించుకోవచ్చు.అనంతరం మిగులు విద్యుత్ని ప్రభుత్వ విద్యుత్ సంస్థ కొనుగోలు చేస్తుంది.ఇందుకు వినియోగదారులకి ప్రభుత్వం యూనిట్కు ఇంత లెక్కన ఖాతాకు నగదు జమ చేస్తుందని ఆయన తెలిపారు. ఎస్సీ,ఎస్టీ వినియోగదారులు డిసెంబర్ 29 లోపు ఆన్లైన్ ద్వారా ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్,ఇంటి కరెంటు సర్వీస్ బిల్లులతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.కోట విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ,లైన్మెన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి డివిజన్ వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించండి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** రెవెన్యూ శాఖ పరిధిలో పనిచేస్తున్న వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ సిఐటియు అనుబంధ తిరుపతి జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు సోమవారం శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు మండల రెవెన్యూ కార్యాలయాల్లో అటెండర్, రికార్డ్ అసిస్టెంట్, వాచ్ మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గుర్తు చేశారు. ఆ పనులన్నీటిని ఏళ్ల తరబడి గ్రామ రెవెన్యూ సహాయకులే చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ పోస్టులన్నిటినీ అర్హత ఉన్న వీఆర్ఏలతో భర్తీ చేశారనీ, శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో కూడా ఆ తరహా ప్రయత్నం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆర్డీవో పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, వీఆర్ఏలు అంకయ్య, బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శత జయంతి ఉత్సవాన్ని జయప్రదం చేయండి



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం పలమనేరు గంగమ్మ తోపు ఆవరణంలో భారత కమ్యూనిస్టు పార్టీ పలమనేరు నియోజకవర్గ ముఖ్యుల సమావేశం చెన్నకేశవులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు ప్రజల కోసం,బడుగు, బలహీన, కార్మిక వర్గాల సంక్షేమం, హక్కుల కోసం, మరియు అణగారిన వర్గాల కోసం, భారత దేశ స్వాతంత్ర్య పోరాట ఉద్యమం పాల్గొని ప్రాణాలర్పించి త్యాగాలతో పోరాటాలతో నేటికీ కొనసాగుతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. పలమనేరు నియోజకవర్గంలో డిసెంబర్ 26న శత జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర, పలమనేరు నియోజకవర్గం నాయకులు చెన్నకేశవులు ,బుర్ర మంజునాథ్ బాబు, గుర్రప్ప,శంకరప్ప, ఎం రాజ సులోచన ,శాంతమ్మ ,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ నుఆవిష్కరించిన ఎన్.వి.ఆర్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలో నిచదళ్ల గ్రామ నివాసి ప్రముఖ యువ పారిశ్రామిక వేత్త ఎన్.వేణుగోపాల్ రెడ్డి మరియు వారి మిత్ర బృందంతో కలిసి ఏర్పాటు చేసిన సేవ సంస్థ ఎన్.వి.ఆర్ ట్రస్ట్ తరపున సోమవారంశ్రీ చౌడేశ్వరి దేవి ట్రస్ట్ నూతన సంవత్సర క్యాలెండర్స్ ని ట్రస్ట్ సభ్యుల ఆద్వర్యంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు వేణు గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరము కూడా చౌడేశ్వరి దేవి ట్రస్ట్ క్యాలెండర్స్ ముద్రించి పుంగనూరు ప్రాంత ప్రజలకు అందజేయడం జరుగుతుందనిఈ సంవత్సరము ప్రజలు అందరూ సుఖ శాంతులతో అయ్యుర్యారోగ్యలతో జీవించాలని మనస్ఫూర్తిగ కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి.ఆర్.ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, నారాయణ రెడ్డి, జయ పాల్ రెడ్డి, వెంకట రమణ రెడ్డి, వెంకట రెడ్డి, చిట్టి, చంద్రమోహన్ రెడ్డి, సందీప్ రెడ్డి,శంకర్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడువిరుపాక్షి,చిన్న రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో కొండ మల్లీశ్వరస్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కంద్రిగ



సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



**పలమనేరు, మేజర్ న్యూస్:** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న రైతాంగ సమస్యలపైన జాతీయ రైతు సంఘాల పిలుపు మేరకు చిత్తూరు జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద సోమవారం ఉదయం రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నిర్వహించి రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతాంగ సమస్యలపై పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రైతు సంఘం నాయకులుఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు జనార్ధన్, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు, నాగరాజ్, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఉమాపతి,జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి మునిరత్నం నాయుడు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల క్షేత్ర స్థాయిలో విద్యుత్ పరిష్కార వేదిక

తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ : తిరుపతి నగరం లో వినియోగదారుల క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ స్వీకారం చుట్టడం జరిగింది. ఇందులో భాగంగా సోమవారం నాడు ఆపరేషన్ టౌన్ డివిజన్ నందు ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ విన్న కోటి చంద్ర శేఖర్ రావ్ 33/11 కె.వి రాజీవ నగర్, తొలప్ప గార్డెన్, ఎల మాండ్యం, ఇస్కాన్ , పార్క్ ఎస్.ఎస్. ఆర్. డి.ఓ ఆఫీసు నందు నిర్వహించడం జరిగింది అనంతరం ఉదయం కరకంబాడి ఎస్.ఎస్ లో ను మరియు సాయంత్రం రాజీవ్ నగర్ ఎస్. ఎస్ లో ను స్వయంగా తిరుపతి టౌన్ డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ విన్న కోటి చంద్ర శేఖర్ రావ్ సమావేశంలో పాల్గొన్నారు.ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారులు తెలుసు కుంటారు అని తెలిపారు. ఈ సమావేశం ద్వారా ద్వారా వినియోగదారుల వారి సమస్యలను రికార్డు చేసుకోవడం తో పాటు సమస్య పరిష్కారం అయ్యే వరకు అధికారులు జవాబుదారీగా వ్యవహరి స్తారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్ర శేఖర్ రావ్ వెంట ఏడిలు



రమేష్ , ఆంజనేయులు, ఏ.ఈ లు పుణ్యకోటి, హరి ప్రసాద్, ఎల్.వి. నాగేంద్ర , ప్రజలు, వినియోగదారులు , తదితరలు పాల్గొన్నారు.

## అర్ధమాలలో ముసిగిన రెవెన్యూ సదస్సు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అర్ధమాల పంచాయతీ సోమ వారం రెవిన్యూ సదస్సు విజయవంతంగా ముగిసింది. సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి పల్లెలు భూ సమస్యలు నిర్మూలన కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సు కార్యక్రమం మండ లంలోని అర్ధమాల పంచాయతీ నందు స్థానిక తహసీల్దార్ ద్వారకా నాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ రెవిన్యూ సదస్సుకు ముఖ్య అతిధులుగా టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య హాజర య్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భూ – హక్కు భూ రక్ష కార్యక్రమం పేరుతో గత వైసీపీ ప్రభుత్వంలో అనేక తప్పులు జరిగాయాని ఆ తప్పులు సరిచేసెందుకు రైతులు కార్యాలయాలు చుట్టూ తిరిగి ఇబ్బంది పడకుండా కూటమి ప్రభుత్వం అధికారులను నేరుగా గ్రామాలకే పంపుతుందన్నారు. ఈసదస్సులో 8 అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సంతోషి బాయి, సర్వేయర్ పూజిత, గ్రామ రెవిన్యూ అధికారులు సుధాకర్, రమేష్ ,స్థానిక సర్పంచ్ పుల్లూరు పెంచలయ్య ,స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, స్థానిక నాయకులు పాలచురు సుబ్బరామయ్య, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాలచురు నరేంద్ర యాదవ్, నాయకులు పునబాక పోలయ్య, సిద్దలయ్య నాయుడు, మురళి నాయుడు,మధు మెహన్ నాయుడు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి "ఖోఖో" పోటీల్లో మంగళం విద్యార్థిని ప్రతిభ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్, మంగళంలోని



పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (జూనియర్ కళాశాల) మంగళం ట్రెండ్స్ నందు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని డి.ప్రత్యూష పుత్తూరులోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 19 నుంచి 22 వరకు జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలలో చిత్తూరు జిల్లా ద్వితీయ స్థానం పొందింది. ఇందులో డి.ప్రత్యూష తన ప్రతిభ చాటిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు తెలిపారు. తమ పాఠశాలలో ఖోఖో,బేస్ బాల్,జంప్ రోప్ వంటి పోటీలలో రాష్ట్రస్థాయి,జాతీయస్థాయిలో విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారని వ్యాయామ ఉపాధ్యాయులు రామకృష్ణ తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు,క్రీడల్లో కూడా రాణించడం ఎంతో సంతోషకరమని ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## పాముకాటుకు గురైన రైతు.. తప్పిన ప్రాణాపాయం



**చౌడేపల్లి మేజర్ న్యూస్:** మండలం లోని చారాల గ్రామపంచాయతీ ఓదుల పేటకు చెందిన రైతు వెంకట్రమణ రెడ్డి తన పొలం వద్ద గడ్డి మోపులు కట్టుచుండగా గడ్డిలో గల పాము కరచింది. ఇది గమనించిన బంధువులు వెంటనే అతడిని చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వచ్చి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం పుంగనూరు ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేశారు. ప్రస్తుతం అతడు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. అతడి ఆరోగ్యం నిలకడగా ఉందని బంధువులు తెలిపారు.

## వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



పలమనేరు, మేజర్‌న్యూస్: స్థానిక ఎలీనా బెట్టిని ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. చిన్నారులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రిస్మస్ తాత వేషధారణతో విద్యార్థినీ విద్యార్థులనుఅందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఏసుప్రభు పుట్టిన రోజును క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మేరీ తుంబాలన్, హెచ్ యం జెస్సి, కరాటే మాస్టర్ దేవేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోవి చంద్రయ్య నాయుడు బారి నుండి బోనుపల్లి గ్రామాన్ని కాపాడండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం బోనుపల్లి గ్రామంలో వైసీపీ నాయకుడు కోవి చంద్రయ్య నాయుడు గ్రామాన్ని ఎందుకు చిన్నాభిన్నం చేస్తున్నాడు. ప్రశాంతంగా ఉన్న గ్రామాన్ని గొడవలు పెడుతూ ఊరిని తగలబెడుతూ అలజడి సృష్టిస్తున్నాడు అని సోమవారం టీడీపీ కార్యాలయంలో బోనుపల్లి గ్రామస్తులు విలేక రులు సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు ముని రాజా నాయుడు ఆధ్వర్యంలో గ్రామంలో జరిగిన విషయాన్ని జలకం ఆనంద్ తమ్ముడు ఎక్కడ చనిపోయాడు. ఎందుకు చనిపోయాడు వివరించారు. సందర్భంగా మునిరాజా నాయుడు మా ట్లాడుతూ ముని సుబ్రమణ్యం అనే అతను చంద్రయ్య నాయుడు దగ్గర పశువులు కాస్తూ ఉండేవాడు వారి పశువులు కొట్టంలోనే చనిపో యాడని తెలియజేశారు. ఈ విషయాన్ని తన మీదకు ఎక్కడ వస్తుందో అని తానే స్వయంగా జలకం ఆనంద్ ద్వారా తిరుపతి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డికి అబద్ధాలు చెప్పించి మాట్లాడించాడు. దానికి అధికార పార్టీ గ్రామ అధ్యక్షుడు రామానాయుడుని నిందించడం జరిగింది. బోనుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకుడు రామానాయుడు మాట్లాడుతూ కరుణాకర్ రెడ్డి మీరు గ్రామాన్ని సందర్శించి నిజా నిజా లు తెలుసుకొని వాస్తవాలు తెలుసుకోవాలని. చిల్లర వైసీపీ నాయకుడు మాటలు విని మాట్లాడటం సరికాదు అని తెలిపారు. జలకం పూర్ణిమ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నన్ను నా తల పగలకొట్టడం జరిగింది, పోలీస్ కంప్లైంట్ ఇద్దామని పోలీస్ స్టేషన్ కు వెళితే కనీసం నా కేసు తీసుకోకుండా నాపై తిరిగి తప్పుడు కేసు నమోదు చేయించారు. తరువాత నేను కోర్టులో వెళ్లి అర్జీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వైఎస్ఆర్ పార్టీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితావు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థినికి డాక్టరేట్



**కార్వేటి నగరం మేజర్ న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి పర్యవేక్షణలో కామర్స్ విభాగము నందు "చిత్తూరు జిల్లాలో ప్రాథమిక సహకార సంఘాలు– వాటి పనితీరు" అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించిన విద్యార్థిని ఉషశ్రీ, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. కళాశాల చరిత్రలో ఇది ఒక మైలురాయి. కళాశాల స్థాపించినప్పటి నుండి డాక్టరేట్ పట్టా పుచ్చుకున్న మొదటి విద్యార్థినీ ఉషశ్రీని కళాశాల సిబ్బంది, ప్రిన్సిపల్ అభినందించారు.

# విజయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అబ్దుల్ కలామ్ పురస్కారాలు



**ఐరాల, మేజర్‌న్యూస్:** పాకాల మండలంలోని దామల్‌చెరువులో ఉన్న విజయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఉపాధ్యాయులకు, విద్యార్థుల కు సుగుణ సైన్స్ అకాడమీ చివుకుల హనుమంతరావు చారిటబుల్ ట్రస్ట్ గుంటూరు వారిచే అబ్దుల్‌కలామ్ పుష్కరాలను ఆదివారం ఉదయం అందజేశారు. ఆదివారం ఉదయం గుంటూరులో హిందు ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలామ్3 వ జయంతి వేడుకలు ముగింపు ఉత్సవాలలో భాగంగా 14వ రాష్ట్ర స్థాయి పోటీలు పురష్కరించుకొని, హైస్కూల్ ప్రిన్సిపాల్ ఇ.మాధవికి అబ్దుల్ కలామ్ విశిష్ట సేవ పురష్కారం, ఆర్. మహుబూబ్బి నిష అనే ఉపాధ్యాయునికి అబ్దుల్‌కలాం విజ్ఞన్ గురు పురష్కారం ఎస్.జయశ్రీ అనే ఉపాధ్యాయు రాలుకి అబ్దుల్ కలామ్ గురు పురష్కారం, హైంధవి, జితిన్ సాయ్, పుణ్యశ్రీ, దర్శన్, వంటి విద్యార్థులకు అబ్దుల్ కలామ్ ఇన్ని రేషనల్ ప్రతిభా పుష్కరాలను అందజేశారు.




**అబ్దుల్ కలామ్ అవార్డు గ్రహీతులకు అభినంధనలు:** కరస్పాండెంట్ బి. మల్లారెడ్డి గుంటూరులో హిందు ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం జరిగిన డాక్టర్ ఏపిజె డాక్టర్ అబ్దుల్ కలామ్ 93వ జయంతి పర్వదినాన్ని పురష్క రించుకొని 14 వ రాష్ట్ర స్థాయి పోటీలలో పాకాల మండలం దామల్ చెరువు నందు ఉన్న విజయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిల కు డాక్టర్ అబ్దుల్ కలామ్ అవార్డు అందుకున్న అవార్డు గ్రహీతు లకు దామల్‌చెరువు విజయఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాం డెంట్ బి.మల్లా రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ పాకాల మండలం దామల్ చెరువులో ఉన్న విజయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పేరును ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొంది గుంటూరులో హిందు ఇంజనీరింగ్ కళా శాలలో ఆదివారం జరిగిన డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలామ్ 93వ జయంతి ముగింపు వేడుకల్లో భాగంగా సుగుణ సైన్స్ అకాడమీ చివుకుల హనుమంతరావు చారిటబుల్ ట్రస్ట్ గుంటూరు వారుచే డాక్టర్ అబ్దుల్ కలామ్ అవార్డులు అందుకున్న ప్రిన్సిపాల్ ఇ.మాధవి, అబ్దుల్ కలామ్ విశిష్ట సేవా పురష్కారం, ఆర్,మహు బూబ్బి నిష, అనే ఉపద్యాయునికి అబ్దుల్‌కలామ్ విజ్ఞన్‌గురుపురష్కారం, ఎస్. జయశ్రీ, అనే ఉపద్యాయురాలుకు అబ్దుల్ కలామ్ గురు పురష్కారం, విద్యార్థిని,విద్యార్థులు హైంధవి, జితిన్ సాయ్, పుణ్యశ్రీ దర్శన్‌లకు అబ్దుల్ కలామ్ ఇన్ని రేషనల్ ప్రతిభా పుష్కరాలు అందుకోవడమే కాకుండా విజయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్, ఉపద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొంది జాతీయస్థాయిలో అవార్డు లు పొందడంలో ఎలాంటి సందేహం లేదని కరస్పాండెంట్ బి.మల్లా రెడ్డి సృష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 65 ఫిర్యాదులు

## జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా ఎస్పీ కార్యాల యానికి వచ్చిన వారి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, ఈ ఫిర్యాదుల పట్ల అలస త్వం వహించకూడదని అధికారులకు ఆదే శాలు ఇచ్చారు. ఫిర్యా దులు సివిల్ కేసులకు సంబంధపడినవి అయి తే వాటిని కోర్టు ద్వారా



పరిష్కరించుకోవాలని బాధితులకు అర్థమయ్యే విధంగా చెప్పి సూచనలు చేయాలని అధికారు లకు సూచనలు చేశారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార. వేధిక కార్యక్రమం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఫిర్యాదు దారులు ఎస్పీ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు ఇచ్చారు. అందరితో జిల్లా ఎస్పీ మాట్లాడి సానుకూలంగా స్పందించి పరిష్కరించే విధంగా చర్యలను తీసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ కార్యాలయానికి 65 ఫిర్యాదులను వచ్చాయి వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు వారికి సంబంధపడిన పోలీస్ స్టేషన్/ సర్కిల్ కార్యాలయాలు/ సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని ఆ ఫిర్యాదులను కూడా ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు జిల్లా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవిమనోహర ఆచారి శాంతి భద్రతలు, నాగభూషణం క్రైమ్ వారు పాల్గొన్నారు.

# ఎర్రచందనం దుంగలు స్వాధీనం... ఒకరు అరెస్ట్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా, బాలపల్లి అటవీ ప్రాంతంలో మూడు ఎర్రచందనం దుంగలు కలిగి ఉన్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి, అతని నుంచి 3ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.టాస్క్ ఫోర్సు ఇన్చార్జి,తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీలు జి.బాలిరెడ్డి,వి.శ్రీనివాసులు రెడ్డి,ఎండీ షరీఫ్ ల మార్గనిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కే.అల్లిబాషా ఆదివారం



సాయంత్రం బాలపల్లి అటవీ ప్రాంతంలోని గుంజనా సెక్షన్‌లో కూంబింగ్ చేపట్టారు. గంగ రాజుపల్లి సమీపంలోని సున్నపురాళ్ల కోన వద్దకు చేరుకోగా, ఒక వ్యక్తి తచ్చాడుతూ కని పించాడు. అతనిని చుట్టుముట్టి విచారించగా అతని వద్ద మూడు ఎర్రచందనం దుంగలు లభ్యమయ్యాయి. అన్నమయ్య జిల్లాకు చెందిన ఆ వ్యక్తిని అరెస్టు చేసి, తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించారు.టాస్క్ ఫోర్సు పోలీసు హెచ్‌సి సుబ్రమణ్యరాజు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

# వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వరస్వామి వారిని పలువురు ప్రము ఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామం సమయంలో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జైమహేశ్వరి, ఉడిపి పీఠాధిపతి విద్యస్య నాథ వైభవ తీర్థ స్వామీజీలు శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లిం చుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.







# ప్రేమ, కరుణ త్యాగానికి ప్రతీక క్రిస్మస్: కలెక్టర్

## క్రైస్తవ సోదర సోదరీమణులకు ఫ్రీ క్రిస్మస్ శుభాకాంక్షలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రేమకు, కరుణ, త్యాగానికి ప్రతీక, జనుల కొరకు వారి పాపాలను శిలువగా మోసిన దేవదూత అని, యేసు ప్రభువు ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలని, కరుణ, ప్రేమ మార్గం జీసస్ మార్గం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. జిల్లా క్రిస్టి యన్, ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించ గా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరవగా జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, చర్చి పాస్టర్లు, పలువురు క్రైస్తవులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫ్రీ క్రిస్మస్ వేడుకలకు హాజరైన వారికి, ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున నేడు అధికారికంగా మన జిల్లాలోని కలెక్టరేట్‌లో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటామన్నారు. తాను మిషనరీ స్కూల్‌లో చదువుకున్నానని, క్రిస్మస్ వేడుకలు తమ స్కూల్‌లో ఘనంగా నిర్వహించుకునే వారని తెలిపారు.



జీసస్ క్రీస్తు చూయించిన మార్గం ప్రేమ, త్యాగ నిరతి మార్గం అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వము క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమం కొరకు అనేక పథకాలు అమలు చేస్తోందని వాటిని ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లల చదువులకు ఉపకార వేతనా లు అందచేస్తున్నారని, వాటిని ఉపయోగించుకొని పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాస్టర్లకు గౌరవ వేతనాలు, వసతి, విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్, చర్చిల మరమ్మత్తులకు నిధులు ఇవ్వడం జరుగుతోం దని, స్మశాన వాటికలకు స్థలాలు అవసరం మేరకు గుర్తించి వాటిని పరిష్కరిస్తామన్నారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ అందరితో కలిసి క్రిస్మస్ కేక్‌నుకట్ చేసి పిల్లలకు, క్రైస్తవ జనులకు తినిపించ గా, పలువురు కేక్‌ను ఒకరికొకరు తినిపించుకున్నారు. పాస్టర్ బైబిల్‌ను కలెక్టర్‌కు బహూకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ యేసుక్రీస్తు చూపిన మార్గం సత్య మార్గమని, యేసుక్రీస్తు మానవాళికి చూపినవి కరుణ, ప్రేమ, శాంతి మార్గాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు సభి కులను విశేషంగా అలరించాయి. కార్యనిర్వహణ అధికారి, జిల్లా మైనారిటీ కార్పొరేషన్ హరనాథ్ రెడ్డి, సాల్మన్ రాజు, డేనియల్‌బాబు, జాన్సన్, సోలమన్ రాజు, అరిల్ అరసు, శరత్‌బాబు, వేదనాయుడు, జయపాల్ పాల్గొన్నారు.



జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
| --- | --- |
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |

# జిల్లాలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు 564 వినతులు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి సోమవారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా నేడు 37 గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నేడు జరిగిన రెవెన్యూ సదస్సులో చంద్రగిరి శాసన సభ్యులు పులిపర్తి నాని తిరుపతి రూరల్ మండలం, అవిలాల గ్రామ రెవిన్యూ సదస్సులో మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సదస్సు నందు మారుమూల ఉన్న ప్రాంత వాసులకు రెవెన్యూ సదస్సులు ఒక గొప్ప సువర్ణవకాశమని ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా భూమి, రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. సత్యవేడు శాసన సభ్యులు కె. అదిమూలం కె వి బి పురం మండలం, కె వి బి పురం గ్రామా రెవిన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రెవిన్యూ సదస్సులలో స్థానిక ప్రజా ప్రతినిధులు,



మండల రెవెన్యూ, సంబందిత అధికారులు పాల్గొని విజయవంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు. తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 10928 అర్జీలు అందాయని అందులో సోమవారం 564 అర్జీలు వచ్చాయని అందులో ఎంక్రోచ్ మెంట్ అఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై - 19, అసైన్మెంట్ ఆఫ్ హౌస్ సైట్స్ పై -37, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -98, , మీ సేవ ద్వారా రెవెన్యూ పై -6, రీ సర్వే పై -70, ల్యాండ్ గ్రాబింగ్ పై -6, ఫాం 22ఎ పై -53, ఆర్ ఓ ఆర్ పై -177, ఇతర విషయాలకు సంబంధించి 85 వచ్చాయని తెలిపారు. ఈరోజు వచ్చిన అర్జీలలో 13 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం

**నగరి, మేజర్ న్యూస్:** ఆన్ లైన్‌లో ఉండే మోసపూరిత వెబ్సైట్స్ ను నమ్మి మోసపోవద్దని నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ తెలియజేశారు. కళాశాలలో కన్స్యూమర్ క్లబ్ విభాగం ఏర్పాటు చేసిన జాతీయ వినియోగదారుల దినోత్సవంలో మాట్లాడుతూ నమ్మకమైన, ప్రభుత్వ గుర్తింపు మరియు ప్రసిద్ధి పొందిన వెబ్సైట్స్ ద్వారానే ఆన్లైన్లో వస్తువులను, సేవలను పొందాలని, లేదంటే మోసపోయే అవకాశం ఎక్కువని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డా. భాస్కర రాజు మాట్లాడుతూ వినియోగదారుడు కాని వ్యక్తి ఉండరని కావున జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో మరియు జిల్లా స్థాయిలో గల వినియోగదారుల కోర్టుల గురించి, వాటి విధి, విధానాల గురించి తగిన అవగాహన పెంచుకోవాలని సూచించారు. పైగా వినియోగదారుల కోర్టులు సులభమైన విధివిధానాలను అవలంభిస్తాయని కావున స్వయంగా మన కేసును మనమే వాదించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. వినియోగ దారులు నష్టానికి, మోసానికి గురికాకుండా చూడటమే వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం 1986 మరియు 2019 (సవరణ చట్టం) ముఖ్య ఉద్దేశ్యమని కళాశాల కన్స్యూమర్ క్లబ్ విభాగం కన్వీనర్ డా.గోపి తెలిపారు. ధర, నాణ్యత, పరిమాణం విషయంలో వినియోగ దారులు నష్టానికి, మోసానికి గురికాకుండా మనల్ని మనం కాపాడుకోవడానికి, చట్టం మనకు రక్షణ కల్పిస్తుందని తెలిపారు. కామర్స్ విభాగం అధ్యక్షుడు డా. భాస్కర్ మాట్లాడుతూ 2024 సంవత్సరం థీమ్ వర్చువల్ విచారణలు మరియు వినియోగదారుల న్యాయానికి డిజిటల్ సాధనాల సౌకర్యం కల్పించడంగా తెలియజేశారు. వినియోగదారుల రక్షణ చట్టం 1986 అందులోని లోపాలు, మరియు సవరణ చట్టం 2019 చేయవలసి వచ్చిన ఆవశ్యకతను వివరించారు. ఆన్లైన్ కొనుగోళ్లు, సైబర్ నేరాలు మరియు ప్రకటనల ద్వారా కూడా మోసపోకుండా వినియోగదారుల హక్కులను సమర్థవంతంగా కాపాడటమే లక్ష్యంగా ఈ 2019 సవరణ చట్టంలో నిబంధనలు పొందుపరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ ఇందిరా ప్రియదర్శిని, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్స్ డా. వేణుగోపాల్, కిరణ్, హరి కృష్ణ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ల కోసమే వ్యవసాయం కాసాయీకరణ - ఏపీ రైతు సంఘం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు దేశాన్ని కార్పోరేట్లకు దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం చివరకు వ్యవసాయాన్ని కూడా ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఏపీ రైతు సంఘం నాయకులు ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరికి నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం ఏపీ రైతు సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ మాట్లాడుతూ 2021లో పార్లమెంట్ సాక్షిగా ప్రధాని మోడీ నల్ల చట్టాలను ఉపసంహరించుకుంటూ రైతులకు క్షమాపణలు చెప్పారని గుర్తు చేశారు. అయితే దొడ్డిదారిన కార్పొరేట్ కంపెనీలకు మేలు జరిగేలా వ్యవసాయాన్ని ప్రైవేటీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం దిశా నిర్దేశం చేస్తూ సర్క్యులర్ జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఢిల్లీ పోరాట రైతుల డిమాండ్ల సాధన, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని మార్కెట్ కమిటీలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరుతూ రైతు సంఘం నాయకులు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ 27 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారనీ, ఆయన ఆరోగ్యం విషమించినా మోడీ సర్కారులో చలనం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా మోడీ రైతుల పక్షాన నిలబడి ఢిల్లీ రైతుల పాదయాత్ర అణిచివేతతో లక్సర్ జైలు లో బందీలుగా ఉన్న రైతులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. రైతు సంఘాల నాయకులతో చర్చలు జరిపి జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడాలన్నారు. జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని సూచించారు. పంటల మద్దతు ధరపై పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శంకరయ్య, గంధం మణి, ముని శంకర్, నాగరాజు, రాపూరు సుబ్రమణ్యం, వేణు, అన్వర్ బాషా, వెంకటేష్, వెలివేంద్రం సుధాకర్, నాగరాజమ్మ పాల్గొన్నారు.






# ప్రజా ఫిర్యాదుల దినోత్సవం వచ్చిన సమస్యలు పరిష్కరించండి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాల యంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల దినోత్సవం వచ్చిన సమస్యలన్నిటిని త్వరగా పరిష్కరించాలని తహశీల్దార్ నాగరాజు అన్నారు. కార్వేటి నగరం తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల దినోత్సవం వీడియో కాన్ఫరెన్స్లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ కార్యాలయంలో సోమవారం వచ్చే అర్జీలు అన్నిటిని పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, ఇన్చార్జి ఈఓపీఆర్డీ నాగరత్నమ్మ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఐపిఎస్ జిఎం-2024 ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రభంజనం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఈ నెల 22వ తేదీ వరకు తిరుపతి ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన 27వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ (ఐ.పి.ఎస్.జి.ఎం)-2024 బాలుర రీజినల్ మీటిలో డాక్టర్ వైసీ జేమ్స్ ఎన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కుప్పం విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి మూడు బంగారు పతకలు, నాలుగు రజిత పథకాలు,6 కాంస్య పథకాలు సాధించి విజయకేతనం ఎగురవేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జగన్నాధరావు ఒక ప్రకటకంలో తెలిపారు. ఎస్.వి.యు రీజన్ లోని మొత్తం 12 పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీటిలో 18 విభాగాలలో పోటీపడ్డారని , అందులో 11 విభాగాలకు 13 పథకాలు తమ కళాశాల విద్యార్థులు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా ఆరు విభాగాల క్రీడలలో జనవరి 28వ తేదీ నుంచి విశాఖపట్నంలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు తమ విద్యార్థులు అర్హత పొందారని తెలిపారు. 1500 మీటర్ల పరుగు పందెంలో ఇ.సీ. ఇ ద్వితీయ సంవత్సరం విద్యార్థి డి. కార్తీక్ ప్రథమ స్థానాన్ని పొంది బంగారు పతకం సాధించడానికి అదే విభాగపు విద్యార్థి జి. కార్తీక్ జావెలిన్ త్రోలో ప్రథమ స్థానములో నిలిచి బంగారు పతకమునను పొందినట్లు తెలిపారు. బాల్ బ్యాడ్ మిన్టన్‌లో ప్రథమ స్థానాన్ని పొంది బంగారు పతకంను సాధించారని చెప్పారు. కంప్యూటర్ బ్రాంచ్ విద్యార్థి షేక్ రోహిత్ లాంగ్ జంప్, హై జంప్, ట్రిపుల్ జంప్ విభాగాలలో ద్వితీయ స్థానంలో నిలిచి మూడు రజత పథకాలను పొందినట్లు తెలిపారు. అదే విభాగం మనకి చెందిన విద్యార్థి ఆర్కే. జగన్మోహన్ చెస్ లో రజిత పథకమును పొందినట్లు చెప్పారు. 200 మీటర్లు రన్నింగ్ రేస్ లో,800 మీటర్ల రన్నింగ్,100 మీటర్స్ x 4 రిలే ,400 మీటర్ల రిలే ట్రిపుల్ జంప్ జవేలెన్ త్రో విభాగంలో మూడవ స్థానం పొంది 6 కాంస్య పథకాలు పొందడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. డాక్టర్ వైసీ జెన్స్ ఎన్ కళాశాల చరిత్రలో ఐపీఎస్ఎంలో 13 పథకాల సాధించడం, ఆరు విభాగాలలో రాష్ట్ర స్థాయి అర్హత పొందడం ఇదే మొదటి సారి అని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడలలో పాల్గొన్న విద్యార్థులను, విజేతులను కళాశాల ప్రిన్సిపాల్ , విభాగాధిపతులు విద్యార్థులను అభినందించారు. క్రీడా సామాగ్రిలను స్పాన్సర్ చేసి విద్యార్థులకు తోడ్పాటునందించిన లయన్స్ క్లబ్ కుప్పం వారియర్స్ అధ్యక్షులు లయన్ డాక్టర్ ఏ మహేష్ , లయన్ డాక్టర్ సునీల్ రాజ్, క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తోడుండి ప్రోత్సహించి ఇంతటి చరిత్ర సృష్టించడంలో కీలక పాత్ర పోషించిన ఇంచార్జ్ ఫిజికల్ డైరెక్టర్ జి.ఎన్ రమేష్‌ను మెంటార్స్ ఈసీఈ సీనియర్ లక్షల సుజాత, మెకానికల్ లెక్చరర్ సి శోభ నాద్రి లు ప్రిన్సిపాల్ అభినందించారు.




# పంచాయతీ కార్యదర్శికి గోపి సన్మానించిన గ్రామస్తులు

**కార్వేటినగరం(మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం ఆర్‌కేవిబిపేట గ్రామపంచాయతీకి నూతన కార్యదర్శి గోపి పంచాయతీ అభివృద్ధి పథంలో ఉండేందుకు దోహదపడాలని, మర్యాదపూర్వకంగా శాలువాతో తెలుగుదేశం మండల యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చెంగల రాయులు, సతీష్, పురుషోత్తం, లోకనాథం, ముని, కుమార్ తదితరులు సత్కరించారు.





## సిపిఐ శత జయంతి ఉత్సవాన్ని జయప్రదం చేయండి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** సోమవారం సాయం త్రం పలమనేరు గంగమ్మ తోపు ఆవరణంలో భారత కమ్యూనిస్టు పార్టీ పలమనేరు నియోజక వర్గం ముఖ్య లసమావేశం సి. చెన్నకేశవులు అధ్యక్షతన జరిగింది.సమావేశానికి విచ్చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26 తారీకున కాన్పూర్ లో ఏర్పాటు చేసిన ఆనాటి నుండి నేటి వరకు ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కార్మిక వర్గం కోసం వారి సంక్షేమం హక్కుల కోసం అణగారిన వర్గాల కోసం భారత దేశ స్వాతంత్ర్య పోరాట ఉద్యమం పాల్గొని ప్రాణాలర్పించి త్యాగాలతో పోరాటాలతో నేటికీ కొనసాగుతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26 న జరిగే శత జయంతి ఉత్సవాన్ని పలమనేరు నియోజకవర్గంలో ఘనంగా జరపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర, పలమనేరు నియోజకవర్గం నాయకులు సి చెన్నకేశవులు ,బుర్ర మంజునాథ్ బాబు, ఏ.గుర్రప్ప,టి. శంకరప్ప, ఎం రాజ సులోచన, శాంతమ్మ ,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి బ్యాంకు ఆద్వర్యంలో డిపాజిట్ మొబలైజేషన్




**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** డిసిసి బ్యాంక్ చౌడేపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా డిపాజిట్ మొబలైజేషన్ ఆంధ్ర ప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగస్తుల యూనియన్ ప్రధాన కార్యదర్శి కే రవికుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంట నారాయణరెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా యూనిట్ జిల్లా అధ్యక్షులు రఘుబాబు జిల్లా కార్యదర్శి గంగిరెడ్డి ఆదేశాల మేర కు 23 24 28 తేదీల్లో డిపాజిట్ మొబలైజేషన్ అన్ని బ్రాంచ్ లో చేయాలని ఆదేశించారు చౌడపల్లి బ్రాంచ్ నందు ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగస్తుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బ్యాంకు రెడ్డప్పడిపాజిట్ శాఖలను పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ ఇతర బ్యాంకుల కంటే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డిపాజిట్ మీద అధిక వడ్డీ,రైతుల సంక్షేమ కోసం పంట రుణాలపై తక్కువ వడ్డీ ఇవ్వటం జరుగుతుంది,అలాగే బంగారు పైన, హౌసింగ్ లోన్ పైన,మహిళలకు డ్వాక్రా రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ నాగవేణి, సూపర్వైజర్ అది, మోహన్ రెడ్డి,విజయ్,భాస్కర్,గీత పాల్గొన్నారు.

## జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా విద్యా సంస్థల నందు ముందస్తు క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసంగిస్తూ జీసస్ యొక్క పుట్టుక మరియు అతను అనుసరించిన జీవన విధానం గురించి గొప్పగా వివరించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రభాకర్ చంగల్ రాజు రెడ్డి వెంకట్ రమణ సునీత నాగరాజు నాయక్ అనిత మహమ్మద్ రఫీ దైవప్రసాద్ బోధ నేతలు సిబ్బంది ఛాత్రో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## జనవరిలో కుర్ర కాలువ సిఎస్ఐ చర్చి పూర్తి చేస్తాం

### -ఫాస్టేట్ కార్యదర్శి డా: ఎలమంచిలి ప్రవీణ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** వచ్చేనెల జనవరిలో కుర్ర కాలువ సిఎస్ఐ చర్చి నిర్మాణం పూర్తి చేస్తామని సీఎస్ఐ తిరుపతి ఫాస్ట్రేట్ కార్యదర్శి డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ స్పష్టం చేశారు.సోమవారం కుర్ర కాలువలోని సి.ఎస్.ఐ చర్చి నందు తిరుపతి ఫాస్ట్ రేట్లు కలిగిన తిరుపతి ముంగిలిపట్టు చెర్లోపల్లి కరకంబాడి కుర్ర కాలువ చర్చిల సంయుక్త సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ..నెలలో కుర్ర కాలువ సి.ఎస్.ఐ చర్చి పూర్తి చేయడమే కాకుండా,మరో మూడు నెలల్లో ముంగిలిపట్టులో కూడా చర్చి నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు.తిరుపతి టౌన్ చర్చి విషయమై వేలూరు సి.ఎస్.ఐ డయాసిస్ బిషప్ మరియు ప్రధాన కార్యదర్శి తో



చర్చించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా కేతగిస్ట్ మిషనరీస్ అలాగే ఫాస్ట్ రేట్ ఆఫీసర్లకు క్రిస్మస్ కానుకలు ఆయన చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో భాగంగా డైలీ ప్రామిస్ తో కూడిన 2025 క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ రెవరెండ్ చంద్రమౌళి, కోశాధికారి విజయ్,కేతగిస్ట్ జైపాల్,కేతగిస్ట్ ఫిలిప్,పిసి మెంబర్ విమలమ్మ,దేవమణి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల భారీ వర్షాలతో నారు మడులు,నాటిన పైర్లు దెబ్బతిన్న రైతులకు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా 80% తో సబ్సిడీ విత్తనాలు ప్రభుత్వం పంపిణి చేస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు.మండలంలోని పునబాక గ్రామ సచివాలయం నందు రైతులకు విత్తనాలు పంపిణి చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలోని పునబాక భీమవరం టెంకాయతోపు పెళ్లకూరు గ్రామాలకు చెందిన రైతులు మరలా ఈ సబ్సిడీ విత్తనాలతో



నార్లు పోసుకొని పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు.అదేవిధంగా మండల వ్యవసాయ శాఖ అధికారి జి.ప్రవీణా మాట్లాడుతూ పి.ఎన్.ఆర్ 15048 రకము క్వింటా 4600 రూపాయలు ఉండగా సబ్సిడీ పోను 920 రూపాయలకు, కె.ఎన్.ఎం 1638 రకము క్వింటా 4050 రూపాయలు ఉండగా సబ్సిడీ పోను 810 రూపాయలకు పంపిణి చేయడం జరుగుతుందని వారు తెలిపారు.మండలంలోని రైతుకు ప్రతి పంటకు గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద పంటనమోదు చేసుకోవాలని పంట నమోదుతో పాటు ప్రతి ఒక్క రైతు తమ పంటకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గంజి దినేష్,స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, స్వర్ణముఖి ఆనికట్టు పునబాక అధ్యక్షులు వేలూరు హరి నాయుడు, నాయకులు సిద్దులయ్య నాయుడు, తాళ్ల యుగంధర్ గౌడ్,యాగని బెన్నీ,పునబాక పోలయ్య, అమాస శివ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

### - కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలప దామోదర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం హౌసింగ్ బోర్డులో చర్చి వద్ద సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని పాల్గొన్నారు. ప్రార్థనలు చేసి తరువాత తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురవం బాబు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అన్ని వర్గాల వారు జరుపుకోదగ్గ పండుగ అని ఏసుప్రభు గొప్ప మహనీయుడని శాంతి కాముకుడని ఆయన నడిచినటువంటి దారి ప్రతి ఒక్కరికి అనుసరణీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ నాయకులు కర్రీ ముళ్ల,ఆంటోనీ, చందు, బద్రి, శంకర్, శ్రీకాళహస్తి మండల నాయకులు నవీన్, ధన



కుమార్. రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, చిరంజీవి, గుణ, ప్రభ, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

### పరాయి వ్యక్తితో భార్య అక్రమ సంబంధం...

## మనస్థాపంతో భర్త ఆత్మహత్య...

**పెనుమూరు మేజర్‌న్యూస్:** ఇటీవల తన భార్య పరాయ వ్యక్తితో అక్రమం సంబంధం పెట్టుకుందని విషయం తెలుసుకున్న భర్త మనస్థాపానికి గురై జీవనాన్ని జీర్ణించుకోలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెనుమూరు మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెనుమూరు మండలం గుడ్యానంపల్లె గ్రామానికి చెందిన రవి ఆచారి రెండవ కుమారుడు. మోహన్ ఆచారి(36) కి పాకాల మండలం గాదంకి గ్రామానికి చెందిన సరిత తో పది సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఓ కుమారుడు కూడా జన్మించారు. అయితే కొంతకాలంగా సరిత గుంటిపల్లె గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఓ ప్రభుత్వ ఉద్యోగితో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఈ విషయం భర్తకు తెలియడంతో గత రెండు నెలలుగా ఈ విషయమై ప్రతిరోజు గొడవ పడుతున్నారు.



అయినా ఆ భార్య సరిత ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాకపోవడమే కాకుండా ఎఫైర్ పెట్టుకున్న ప్రభుత్వ ఉద్యోగి తోనే ఉంటానంటూ భార్య తేల్చి చెప్పడంతో మనస్థాపం చెంది మోహన్ ఆచారి సోమవారం తెల్లవారుజామున గ్రామస్తులకు సెల్ఫీ వీడియో తీసి తన గోడు వెళ్లబోసుకున్నాడు. ఇప్పటినుండి మోహనా చారి కనబడకపోవడంతో వీడియో చూసిన గ్రామస్తులకు, కుటుంబీకులు, స్నేహితులు మోహన్ ఆచారి ఆచూకీ కోసం పలు ప్రాంతాలలో గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో గ్రామానికి సమీపంలోని ఓ క్వారీ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం మేరకు పోలీసులు మృతదేహం స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**ఐరాల, మేజర్‌న్యూస్:** ఐరాల మండల అభివృద్ధి అధికారిణి ధనలక్ష్మి ఐరాల మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం మధ్యాహ్నం సందర్శించి తనిఖీ చేశారు. ఆమె వైద్య సిబ్బంది మండల పేద ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ప్రస్తుతం పేద ప్రజలకు అందిస్తున్న వైద్యసేవల గురుంచి విచారణ చేసి అడిగి తెలుసుకున్నారు, ప్రజలతో మాట్లాడి వారికి అందిస్తున్న వైద్య సేవలు, వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజలందరికీ ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రధానంగా గర్భిణీ స్త్రీలు ఖచ్చితంగా హాస్పిటల్‌లో డెలివరీ చేయించుకోవాలని తద్వారా వారికి మంచి వైద్య సహాయం అందుతుందని తెలియజేశారు. మండలంలోని పేదప్రజలు ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది తీరుపై ఏలాంటి ఫిర్యాదుల వచ్చనా వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని వైద్య సిబ్బందిని ఎంపీడీఓ ధనలక్ష్మి హెచ్చరించారు.

## 29న ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆస్థాన మండపంలో ఈనెల 29 వతేది ఆదివారం ఉదయం10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చిత్తూరుకి చెందిన శ్రీ వెంకటేశ్వర అయుర్వేద మెడికల్ కాలేజి,వైద్యశాల వారి  ఆధ్వర్యంలో ఉచిత అయుర్వేద ఉచిత వైద్యశిభిరం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కె.పెంచల కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు.  కావున పలువురు ప్రజలు,  భక్తులు, స్థానికులు, ఉభయదార్లు  ఉచిత ఆయుర్వేద  వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈవో కోరారు.

## హజరత్ సయ్యద్‌షా సర్దార్ గందోత్సవంలో ప్రభుత్వ విప్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సమీపంలో వెలసిన హజరత్ సయ్యద్ షా సర్దార్ అవులియా జలాలి వారి గందోత్సవం రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ గందోత్సవం, పాతియా పాల్గొన్నారు. దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పక్కీళ్లు వివిధ విన్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగగ్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రవి యాదవ్, ఈశ్వర్, జగన్నాథం, సోమశేఖర్ యాదవ్ సోము చిరంజీవి కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నమలై, మురళి చంగల్ రాయులు, కిషన్ చందు, ముస్లిం నాయకులు ఉస్మాన్,నోషాద్, సికిందర్, నియాజ్, సందాని, ముజీబ్, సల్మాన్, అమీర్ ఖాన్, ఇమ్రాన్ హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఎస్సి బాలికల హాస్టల్ ఎంపీడీఓ తనిఖీ

**ఐరాల, మేజర్‌న్యూస్:** ఐరాల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సాంఘీక సంక్షేమ శాఖ ఎస్సి బాలికల వసతి గృహాన్ని ఐరాల మండల అభివృద్ధి అధికారిణి ధనలక్ష్మి ఆకస్మికంగా  సోమవారం సాయంత్రం సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం ఆమె బాలికలతో ముచ్చటించారు. ప్రస్తుత పరిస్తితులలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను  బాలికలకు తెలియజేశారు. అసాధారణ పరిస్తితులలో ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో వారికి తెలియజేశారు. బాల్య  వివాహాలను చేసుకోకూడదని, తద్వారా భవిష్యత్తులో వారు ఎదుర్కొనే సమస్యలను వారికి వివరించినారు. తల్లిదండ్రులు బలవంతం చేస్తే అత్యవసర ఫోన్ నెంబర్లు, ఐసీడియస్/పోలీస్/ సంభదిత అధికారులకు వెంటనే తెలియజేస్తే వారు సకాలంలో సహాయం చేస్తారని  అధికారుల సహకారంతో మంచి భవిష్యత్తు కు పునాది వేసుకోవాలని సూచించారు. బాలికలు ప్రభుత్వం అందిస్తున్న వసతులు, ఇతర సహాయ సహకారాలు సరిగ్గా అందుతున్నాయా లేదా విచారణ చేసి హాస్టల్ వార్డెన్‌లకు తగిన సూచనలు జారీ చేశారు.



## గీతం స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** సోమవారం స్థానిక భవాని నగర్ లోని గీతం స్కూల్ నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెగా మేళ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులు తమ సృజనాత్మకతను తెలియపరుస్తూ అనేక కళారూపాలను నిర్మించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ్‌కుమార్ మాట్లాడుతూ మతాలకు అతీతంగా దేశ ప్రజల ఐక్యతను తెలుపుతూ ఎంతో అద్భుతంగా ఏర్పాటు చేసిన ఈ మేళా ఎంతో సందేశాత్మకంగా ఉందన్నారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ కిన్నెర శ్రీదేవి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా చిన్నతనం నుంచి విద్యార్థులకు విద్యాబోధన జరగాలన్నారు.తమ పాఠశాలలో అన్ని మతాలను గౌరవిస్తూ విద్యార్థులు ఉత్తమ భారతీయ పౌరులుగా ఎదగడంలో గీతం దోహదపడుతుంది అని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ఇంతటి సమున్నత భావాలతో విద్యార్థులు మెలగడం చాలా ఆనంద దాయకమని స్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించబడిన ఉత్తమ కళారూపాలకు అతిథిగా విచ్చేసిన విజయ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేసి, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.